RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 | సంచిక :69 | హైదరాబాద్ | బుధవారం, మార్చి 26, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంలో శ్రవణ్‌రావుకు ఊరట

### మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు

**న్యూఢిల్లీ**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడు, ఓ మీడియా సంస్థ ఎండీ శ్రవణ్‌రావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయనకు మధ్యంతర రక్షణ కల్పిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ శ్రవణ్ హైకోర్టును ఆశ్రయించగా, ఈ నెల 2న ఆ పిటిషన్ తిరస్కరణకు గురైంది. దాంతో శ్రవణ్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. శ్రవణ్‌రావు తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలను వినిపించారు. తన క్లైంట్ విచారణకు సహకరిస్తారని, అందుబాటులో ఉంటారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దర్యాప్తు అధికారులు ఇప్పటి వరకు తన క్లైంట్‌ను విచారించేందుకు ఎలాంటి నోటీసులివ్వలేదని గుర్తుచేశారు. .

# ఆ నలుగురికే ఛాన్స్!



- తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్..
- ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా.. ఇందులో నాలుగు స్థానాలను భర్తీ చేయనున్నట్లు తెలుస్తున్నది.
- మైనారిటీలకు ఇవ్వాలనుకుంటే మరొకరికి అవకాశం
- ఇద్దరు రెడ్లు, ఒక బీసీ,ఒక ఎస్సీ సామాజిక వర్గం నేతకు అవకాశం
- చీఫ్ విప్ మాత్రం రెడ్డి సామాజిక వర్గం నేతకు కట్టబెట్టేయోచనలో అధిష్ఠానం నిర్ణయం
- ప్రస్తుతం మంత్రి పదవి రేసులో పలువురు ఎమ్మెల్యేల పేర్లు

**ఢిల్లీ/హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు, ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా.. ఇందులో నాలుగు స్థానాలను భర్తీ చేయనున్నట్లు తెలుస్తున్నది. మైనారిటీలకు ఇవ్వాలనుకుంటే మరొకరికి అవకాశం కల్పించనుంది. ఇద్దరు రెడ్లు, ఒక బీసీ,ఒక ఎస్సీ సామాజిక వర్గం నేతకు అవకాశం కల్పించనుండగా.. చీఫ్ విప్ మాత్రం రెడ్డి సామాజిక వర్గం నేతకు కట్టబెట్టేయోచనలో అధిష్టానం నిర్ణయం తీసుకుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక -

## ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై సుప్రీం అసహనం

- కౌంటర్ దాఖలు చేయడానికి ఇంకా ఎంత టైం ఇవ్వాలి
- ఇంకా ఎన్ని రోజులు గడువు ఇవ్వాలంటూ ధర్మాసనం ఆగ్రహం
- పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అని జడ్జి జస్టిస్ గవాయి చురకలు
- ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు పిటిషన్ తదుపరి విచారణ ఏప్రిల్ 2కు వాయిదా
- ఫిర్యాదులపై 4 వారాల్లో షెడ్యూల్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది



**న్యూఢిల్లీ**

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణలో భాగంగా ప్రతివాదులపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి ఇంకా ఎంత టైం ఇవ్వాలి, ఇంకా ఎన్ని రోజులు గడువు ఇవ్వాలంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అని జడ్జి జస్టిస్ గవాయి చురకలు అంటించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు పిటిషన్ తదుపరి విచారణను సుప్రీం ధర్మాసన ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. ఆ విచారణలో ప్రతివాదుల వాదనలు వినే అవకాశం ఉంది. టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరఫున లాయర్ సుందరం వాదనలు వినిపించారు. టిఆర్ఎస్ నుంచి గెలిచి అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలో చేరారని -



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం వెలికితీత

- ఇంజినీర్ మనోజ్‌కుమార్‌గా గుర్తింపు
- టన్నెల్ నందు సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బంది
- కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు
- అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానం

**అచ్చంపేట**

దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నందు 33వ రోజు మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్ నందు సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ .



## జస్టిస్ వర్మ అంశంపై రాజ్యసభ ఛైర్మన్ అఖిలపక్ష సమావేశం

- జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వ్యవహారంపై కార్యాచరణను నిర్ణయించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు
- సభా నాయకుడు జేపీ నడ్డా, ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం హాజరు
- ఇది కచ్చితంగా చాలా తీవ్రమైన అంశం
- జస్టిస్ వర్మ వ్యవహారంపై ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీ సీజేఐ ఇప్పటికే ఏర్పాటు



## ఒకే దేశం-ఒకే ఎన్నిక.. జేపీసీ గడువు పొడిగింపు!

- పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం
- కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది.
- రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం
- ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు.



## ప్రజాప్రతినిధులు లేని పాలన ఇంకెన్నాళ్లు?

- మూడేళ్ల క్రితమే ముగిసిన బీఎంసీ కార్పొరేటర్ల పదవీకాలం
- పలుమార్లు ఎన్నికల వాయిదా... కమిషనర్ల ఆధ్వర్యంలోనే కార్యకలాపాలు
- ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ప్రతిపక్షాల మండిపాటు
- ఇంకెన్ని రోజులు ఎన్నికలు వాయిదా వేస్తారంటూ ఆగ్రహం

## దేవుళ్లని మోసం చేసిన రేవంత్‌కు రైతులను మోసం చేయడం ఓ లెక్క



- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు
- అధికారంలోకి వచ్చినా మొదటి రోజే రూ 2లక్షలు చేస్తామని చేతులెత్తేశారు.
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

**మెదక్**

దేవుళ్లను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి రైతులను మోసం చేయడం ఓ లెక్క' అని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అధికారంలోకి వచ్చినా మొదటి రోజే రూ 2లక్షలు చేస్తామని చేతులెత్తేశారు. దేవుళ్లను మోసం చేసిన రేవంత్‌కు రైతులను మోసం చేయడం ఓ లెక్క. రైతులతో మిత్తిలు కట్టించి రుణాలు ఇవ్వలేదు. మొదటి ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ సర్కార్ మోసం చేసింది. అన్ని వర్గాలను ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. అసెంబ్లీలో మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ముఖం చాటేసిందది.

# సంపాదకీయం

## రైతులపై ప్రభుత్వాల చిన్నచూపు!

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోకి వెళ్లినా పంటల సాగు ఖర్చు పెరిగిపోవడం, దిగుబడి తగ్గడం, మార్కెట్‌లో ధర లేకపోవడం, రైతుల దివాళాలు సర్వసాధారణం అయ్యాయి. అన్నింటికన్నా ముందు మార్కెట్లోకి వచ్చింది పత్తి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు నల్లి తెగులు వచ్చి ఎకరానికి సరాసరిన 5 క్వింటాళ్ళకు మించి రాలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది క్వింటాలుకు రూ.7521. కానీ ఖర్చు మాత్రం రూ.9400 అయ్యిందని పత్తి ఉత్పత్తిదారుల అసోసియేషన్ ప్రకటించింది. కానీ బయట వ్యాపారస్తులు కొంటున్న ధర రూ.5000 నుండి రూ.6500 వరకు ఉంటుంది. దీనికి అధికారులను కారణం అడిగితే పొడుగు పింజ పత్తి విదేశాలలో మనకన్నా తక్కువ రేటుకు దొరుకుతున్నదని, ప్రైవేట్ వ్యాపారస్తుల ద్వారా లక్ష బేళ్లు పత్తి తక్కువ రేటుకు దిగుమతి అయ్యిందని చెప్తున్నారు. దీనివలన పత్తి రైతులకు కాటన్ కార్పొరేషన్ ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. బడా వ్యాపారస్థులదే రాజ్యం అయిపోయింది. కాటన్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాలను యార్డుల నుండి ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులకు మార్చడం వలన రైతుల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయ్యింది. ఇప్పుడు కాటన్ దిగుబడి బ్రెజిల్‌తో పోల్చితే మన దేశంలో నాల్గవ వంతు మాత్రమే ఉందని, దానిని పెంచడానికి కొత్త బడ్జెట్‌లో 'కాటన్ మిషన్' అని ఒక కొత్త ప్రయోగాన్ని కేంద్ర ప్రభుత్వం చేయబోతున్నట్లుగా ప్రకటించింది. పత్తి రైతులకు రక్షణగా ఉండే విధంగా ఈ మిషన్‌ని నడిపితేనే రైతులకు ఉపయోగపడుతుంది. లేదంటే నిరుపయోగమవుతుంది. రోజురోజుకు పత్తి వ్యాపారస్థులు కోటీశ్వరులు అవుతున్నారు. పత్తి రైతులు ఆత్మహత్యల వైపు నెట్టబడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనే బాధ్యతను వదిలివేస్తే జరిగే పరిణామాలు ఇవే. మిర్చికి నల్లి తెగులు వచ్చి ఎకరాకు సరాసరిన 5 క్వింటాలకు మించి దిగుబడి రాలేదు. గత సంవత్సరం సరాసరిన రూ.20 వేలు ఉన్న రేటు ఈ సంవత్సరం కూడా వస్తుందని రైతులు ఆశపడ్డారు. కానీ రూ.8 వేల నుండి రూ. 12 వేల మధ్యనే మార్కెట్ ఉన్నందున రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మార్కెట్‌కు వచ్చిన రైతులు క్వింటాలుకు రూ.11,781 కన్నా తక్కువకు అమ్ముకుంటే... ఆ తగ్గిన మొత్తాన్ని వారికి చెల్లిస్తామని ఒక పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ లోపుగా రూ.12,000కు దగ్గరగా ధరలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప పథకం అని ప్రవేశపెట్టినా అది పనికిరాదని తేలిపోయింది. ఆశతో ఉన్న మిర్చి రైతులు నిరాశకు గురయ్యారు. ఇప్పటికైనా రైతులు ఎదురు చూస్తున్న విధంగా క్వింటాకు రూ. 20 వేలు ప్రభుత్వాలు చెల్లిస్తేనే వారికి న్యాయం చేసినట్లు.ధరలు తగ్గిపోయి ఏమి చేయాలో తెలియని శనగ రైతులు కోల్డ్ స్టోరేజ్‌లకు చేర్చారు. కందులు, మినుములు, పెసలు గత సంవత్సరంతో పోల్చితే తక్కువ రేట్లే ఉన్నాయి. ఈ పంటలకు కూడా ధరల స్థిరీకరణ నుండి రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయాలి. ఇప్పుడు వచ్చిన నల్ల బెర్లి పొగాకును ఇంతవరకు ఏ వ్యాపారస్తులూ అడగడం లేదు. వ్యాపారులు కొంటారో, కొనరో అని రైతులు ఆందోళనగా ఉన్నారు. గత సంవత్సరం లాగా ధర బాగా ఉంటుందని ఆశపడిన పేద, కౌలు రైతులు ఎక్కువ ధరకు పొలాలు కౌలుకు తీసుకుని పొగాకు వేశారు. ఇప్పుడు ఈ పరిస్థితిని చూచి కౌలు రైతులు ఆందోళన పడుతున్నారు. కోకో రైతుల పరిస్థితి విచిత్రంగా ఉంది. మన రాష్ట్రంలో 10 వేల మంది రైతులు 50 వేల ఎకరాలలో కొబ్బరిలో అంతర పంటగా దీనిని వేశారు. గత సంవత్సరంలో కేజి 1000 రూపాయల నుంచి రూ.1050గా ఉన్న కోకో నేడు రూ.200 నుంచి రూ.300 మధ్యలో దోబూచులాడుతోంది. కాడ్‌బరీ, ఇతర కార్పొరేట్ కంపెనీలు కుమ్మక్కై సరైన ధరలు రాకుండా చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని పొగాకుకు లాగా ఓపెన్ ప్లాట్‌ఫారాలను ఏర్పాటు చేయడం, కనీస మద్దతు ధరను ప్రకటించడం, అవకాశం ఉన్నప్పుడు అంతర్జాతీయ మార్కెట్ ధర వచ్చేట్లుగా చేయాలని రైతులు కోరుతున్నారు. విశాఖ డెయిరీ ఆధారంగా జరుగుతున్న పాల రైతుల పోరాటం చూస్తున్నాం. రాష్ట్రమంతా 40 లక్షల కుటుంబాలు సంవత్సరానికి లక్ష కోట్లకు పైగా విలువైన పాలను ఉత్పత్తి చేస్తున్నారు. దాణా ధర, ఇతర ఖర్చులు పెరిగిపోయి పాడి రైతులకు గిట్టుబాటు కాకుండా పోయింది. దానికి తోడు ప్రభుత్వ బాధ్యతా రాహిత్యం కారణంగా ప్రైవేట్ వ్యాపారస్తులు లాభపడుతున్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన లీటరుకు 5 రూపాయలు బోనస్, దాణా సగం రేటుకే సబ్సిడీని ఈ ప్రభుత్వమైనా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. వాటి గురించి టిడిపి కూటమి ప్రభుత్వం చప్పుడు చేయడం లేదు.మన రాష్ట్రంలో 5 లక్షల ఎకరాలలో మామిడి తోటలు పూత రాలిపోయి రైతులు ఆందోళనలో ఉన్నారు. జీడి మామిడి రేటు పూర్తిగా ప్రైవేట్ వ్యాపారస్తులపరం అయిపోయింది. టొమాటో, ఉల్లి ధరల గురించి మాట్లాడకపోవడమే మంచిది. ఎప్పుడు ఏది ఆకాశానికి ఎగురుతుందో, పాతాళానికి పడిపోతుందో తెలియడం లేదు. కొబ్బరి, కాఫీ, మినుములు, పెసలు, చెరకు, పసుపు లాంటి పంటల ధరలకు దిక్కే లేదు.ఫ్రూట్స్ బాస్కెట్‌గా ప్రకటించిన రాయలసీమ గత ప్రభుత్వంతో పోల్చితే కొద్దిగా మెరుగైనప్పటికీ మార్కెట్ సౌకర్యాలుగానీ, ఎగుమతి సౌకర్యాలు గానీ కొత్త వంగడాలను పరిచయం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రధాన పంట వరి ధాన్యం బస్తాకు రూ. 300 నుంచి రూ. 500 వరకు మద్దతు ధర కన్నా తక్కువ రేటుకు రైతులు తెగనమ్ముకుంటున్నారు. నేడు నెల్లూరు జిల్లాలో అదే చూస్తున్నాము. ఈ పంటల ధరలు దిగజారడానికి గల కారణాన్ని పరిశీలిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల పట్ల ఉన్న చిన్న చూపు స్పష్టమవుతుంది.

ఈ సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వాలు సమన్వయంతో సహకారంతో చిన్న పేద రైతులు నిల్వ చేసుకోవడానికి సరైన గోడౌన్లు, పంటల స్థిరీకరణ నిధి అందుబాటులో ఉండేట్లుగా చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్లో స్థిరీకరణ నిధికి సున్నా చుట్టింది. ఇక మిగిలింది ప్రైవేట్ వ్యాపారస్తుల దయాదాక్షిణ్యాలు మాత్రమే. ఇలాంటి స్థితిలో కేరళ లాగా కనీస మద్దతు ధరల చట్టం, రుణ మాఫీ చట్టం రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఢిల్లీ చుట్టుపక్కల కనీస మద్దతు ధర కోసం జరుగుతున్న పోరాటాన్ని నీరుగారుస్తున్నారు. సంవత్సరానికి 2 నుండి 3 లక్షల కోట్లతో కేంద్రం కనీస మద్దతు ధరల చట్టం అమలు పరిస్తే వ్యవసాయంలో ఉన్న 60 కోట్ల మందికి రక్షణ కల్పించినట్లు అవుతుంది. చైనా, జపాన్‌లో లాగా పంటల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవడం వలన ఈ ధరల సంక్షోభాల నుండి వ్యవసాయాన్ని బయట పడవేయగలుగుతుంది. దేశాన్ని కాపాడగలుగుతుంది.

# అమెరికా ఆధిపత్యానికి బీటలు

ప్రపంచం మీద పెత్తనం చెలాయిస్తున్న శక్తులు తమ ప్రచార దిశను మార్చుకున్నట్టుంది. నిన్నటిదాకా అంతర్జాతీయ వాణిజ్యం మీద ఏ దేశమూ ఎటువంటి ఆంక్షలూ విధించకూడదని, ఆంక్షలు లేని వాణిజ్యం భాగస్వాములందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు తమ తమ దేశాల ప్రయోజనాలను రక్షించుకోవడమే ప్రధానంగా మారినట్టు కనిపిస్తోంది. దానితోబాటు పాత కాలపు వలసాధిపత్య భావాలను కూడా మళ్ళీ ప్రకటిస్తున్నారు. ఈ ప్రపంచాన్ని శాసించే హక్కు తమకే ఉందన్నట్టు ప్రవర్తిస్తున్నారు. అమెరికా వివిధ దేశాలతో జరిపే వాణిజ్యంలో ఆ దేశాల నుండి దిగుమతి చేసుకునే సరుకులే ఎక్కువ. అమెరికా నుండి ఆ దేశాలకు జరిగే ఎగుమతులు తక్కువ. ఇప్పుడు ట్రంప్ అటువంటి దేశాల నుండి వచ్చే దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తున్నాడు. ఈ చర్యల్లో ఆర్థిక హేతుబద్ధత కన్నా ప్రజలను ఆకట్టుకోవడమే ప్రధానంగా కనిపిస్తోంది. గతంలో అమెరికా చాలా ఉదారంగా ఇతర దేశాల ఎడల వ్యవహరించినట్టు, దానివలన ఆ దేశాలన్నీ ప్రయోజనాలు పొందినట్టు, ఇప్పుడు అమెరికా తన స్వంత దేశపు పరిశ్రమల రక్షణకు, తన స్వంత కార్మికుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడానికి సుంకాల పెంపు తప్పదన్నట్టు ఈ నాటకం నడుస్తోంది. పెట్టుబడి ఎప్పుడూ రంగులు మారుస్తూనే వుంటుంది. నయా ఉదారవాద శకం ప్రపంచం మీద తన విధానాలను రుద్దడానికి ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్ వంటి సంస్థలను సాధనాలుగా వాడుకోవడంతో ఆవిష్కరించబడింది. ప్రపంచంలో ఎక్కడెక్కడ చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టవచ్చో, అక్కడికల్లా ప్రపంచ పెట్టుబడి తరలిపోయింది. ఎక్కడ సహజ వనరులు చౌకగా దొరుకుతాయో అక్కడ వాటిని చేజిక్కించుకుంది. ఒకదాని వెంట మరొకటిగా దేశాలు ఈ నయా ఉదారవాద పెత్తనానికి లొంగిపోయాయి. పోటీ ప్రపంచం అనే పేరుతో తమ తమ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద తమకున్న నియంత్రణను విడిచిపెట్టి, తమ పాలనా విధానాలను తామే రూపొందించుకునే హక్కును సైతం గాలికొదిలేశాయి. దిగుమతుల మీద ఆంక్షలు ఎప్పుడైతే సడలించడం జరిగిందో అప్పుడు ఆ యా దేశాల్లోకి పెద్దపెట్టున సరుకులు వచ్చిపడడం మొదలైంది. దాని వలన దేశీయ పరిశ్రమలు దెబ్బ తిన్నాయి. ఈ విధానాలకు లోబడి వ్యవహరించడానికి నిరాకరించిన చైనా వ్యూహాత్మకంగా తన స్వంత శక్తి సామర్థ్యాలను పెంచుకోవడం మీద కేంద్రీకరించింది. ప్రపంచ మార్కెట్‌లో పోటీ పడగల సామర్థ్యాన్ని పెంచుకుంది.

చాలామంది ఆర్థిక వ్యాఖ్యాతలు చైనా బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందన్న వాస్తవాన్ని గుర్తిస్తున్నారు కాని అలా ఎదగడానికి కారణం చైనా నయా ఉదారవాద విధానాల చట్రంలో ఇమిడేందుకు తిరస్కరించి తన స్వంత విధానాలను అమలు చేయడమేనన్న వాస్తవాన్ని మాత్రం గుర్తించరు. ప్రస్తుతం జి-7 దేశాలు నమోదు చేస్తున్న ఆర్థిక వృద్ధిరేటు కన్నా ఎక్కువ వృద్ధిరేటుతో ఉన్న దేశాలు బ్రిక్స్ కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి. అమెరికా అగ్ర స్థానం క్రమంగా చేజారుతోంది. అందుకే దిక్కు తోచని స్థితిలో పడి గతంలో తాను ప్రవేశపెట్టిన స్వేచ్ఛా వాణిజ్య సూత్రాలను ఇప్పుడు తానే ఉల్లంఘిస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడి ప్రయోజనాల గురించి మాట్లాడుతూ వచ్చిన అమెరికా ఇప్పుడు 'జాతీయ ప్రయోజనాల' గురించి మాట్లాడుతోంది. ఎంత గొప్పగా జాతీయ ప్రయోజనాల గురించి మాట్లాడినా, అదనంగా విధించిన సుంకాల వలన అమెరికాకు దిగుమతి అయ్యే సరుకుల ధరలు పెరుగుతాయి. దానివలన అమెరికన్ పౌరులు ఎక్కువ సొమ్ము వెచ్చించాల్సి వస్తుంది. ఇంకో పక్క ఈ కొత్త సుంకాలపై అంతర్జాతీయ పెట్టుబడి ఏ విధంగా ప్రతిస్పందిస్తుందో, ఆ యా దేశాలు అమెరికాతో తమ వాణిజ్య సంబంధాలను ఏ విధంగా మార్చుకుంటారో చూడాలి. దీని పర్యవసానాలను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఏ విధంగా స్వీకరిస్తుందో అదీ చూడాలి. వాణిజ్య సంబంధాలలో పెరుగుతున్న అనిశ్చిత పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన ఉత్పత్తి, సరఫరా చెయిన్లను ఏ విధంగా దెబ్బ తీస్తాయో అది కూడా పరిశీలించాలి. ప్రస్తుతం అమెరికా, భారత్‌ల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు రానున్న కాలంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపుతాయో చూడాలి.

భారతదేశానికి, అమెరికాకు నడుమ 125 బిలియన్ల డాలర్ల (12,500 కోట్ల డాలర్లు లేదా రూ.10, 79,500 కోట్లు) వాణిజ్యం సాగుతోంది. అమెరికాకు భారతదేశం ఎగుమతి చేసే సరుకులపై విధించే సగటు సుంకం ఇప్పుడు 2.8 శాతం ఉంది. అదే అమెరికా భారతదేశానికి ఎగుమతి చేసే సరుకుల మీద సగటు సుంకం 7.7 శాతం ఉంది. ఇప్పుడు అమెరికా కూడా భారతదేశం నుండి ఎగుమతి అయ్యే సరుకుల మీద 7.7 శాతానికి సుంకాన్ని పెంచనుంది. దీని వలన వివిధ రంగాలలో వివిధ రకాలుగా ప్రభావం పడుతుంది. ట్రంప్ కోరుతున్నట్టు అమెరికా నుండి మనకు దిగుమతి చేసుకునే సరుకులపై మనం సుంకాన్ని గనుక తగ్గిస్తే అప్పుడు అక్కడి నుండి ఎక్కువగా దిగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులు భారతీయ మార్కెట్ లో చౌకగా లభిస్తాయి. మన స్వదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు రేట్లు ఇంకా తగ్గిపోతాయి. అదే మనదేశం నుండి ఎగుమతి అయే సరుకులపై అమెరికా ఎక్కువ సుంకాన్ని విధిస్తే ఇక్కడి నుండి మనం పంపే ఆటో విడి భాగాలు, మాంసం తదితర ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తులు, వజ్రాలు, బంగారు ఆభరణాలు, రసాయనాలు, ఔషధాలు వంటివి మరింత ఖరీదౌతాయి. అప్పుడు వాటికి అమెరికాలో డిమాండ్ తగ్గుతుంది. ఒక తాజా అధ్యయనం ప్రకారం మన దేశం నుండి ఎగుమతి చేసే ప్రాసెస్డ్ ఫుడ్ మీద సుంకం 32.37 శాతం పెరుగుతుంది. అదే విధంగా ఆటో విడి భాగాల మీద 23.10 శాతం, వజ్రాలు, ఆభరణాల మీద 13.32 శాతం, రసాయనాలు, ఔషధాల మీద 8.63 శాతం పెరుగుతుంది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువుల మీద, లెదర్, పేపర్, గ్లాస్, ప్లాస్టిక్ వస్తువుల మీద, జౌళి, దుస్తుల మీద, యంత్రాల మీద, కంప్యూటర్ తయారీలో ఉపయోగించే ఖనిజాల మీద, వివిధ రకాల లోహాల మీద సుంకాలు పెరుగుతాయి. సుంకాలు పెరిగితే మనం ఎగుమతి చేసే సరుకుల ధరలు పెరుగుతాయి. దాని ఫలితంగా మన ఎగుమతులు తగ్గవచ్చు. మరోపక్క అమెరికా తాను భారతదేశానికి ఎగుమతి చేసే వ్యవసాయోత్పత్తుల మీద విధిస్తున్న సుంకాన్ని తగ్గించాలని పట్టుబడుతోంది. ప్రస్తుతం ఇండియా నుండి అమెరికాకు ఎగుమతి అయే వ్యవసాయోత్పత్తుల మీద అక్కడ 5.3 శాతం సుంకం పడుతోంది. అదే అమెరికా నుండి ఇండియాకు వచ్చే వ్యవసాయోత్పత్తుల మీద 37.7 శాతం సుంకం విధిస్తున్నాం. ఇప్పుడు గనుక అమెరికా కోరిన విధంగా అక్కడి నుండి వచ్చే దిగుమతులమీద సుంకాన్ని 5.3 శాతానికి తగ్గిస్తే అది మన భారతీయ రైతుల పాలిట వినాశకరంగా మారుతుంది. అమెరికా తన వ్యవసాయ రంగానికి భారీగా సబ్సిడీలు ఇస్తోంది. అక్కడి అగ్రో-ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని గుత్తాధిపతులు ఆ సబ్సిడీలను ఉపయోగించుకుని భారతీయ మార్కెట్లను తేలికగా ఆక్రమిస్తారు. దాని ఫలితంగా ఇక్కడ ఉన్న చిన్న చిన్న రైతులు, చిన్న ఉత్పత్తిదారులు చితికిపోతారు. ఇప్పటికే వినిమయ సరుకుల ఉత్పత్తి రంగంలో దిగుమతుల దాడి ఫలితంగా దేశీయ పరిశ్రమలు దారుణంగా దెబ్బ తినిపోయాయి. ఇకపైన రైతుల పరిస్థితీ అలాగే అవుతుంది. ఏ దేశానికి ఆ దేశం తన జాతీయ అవసరాల రీత్యా, ప్రత్యేకతల రీత్యా సుంకాలను విధిస్తుంది. దానికి భిన్నంగా అగ్రరాజ్యం ప్రయోజనాల కోసం సుంకాల విధానాన్ని మార్చితే దాని ప్రతికూల ప్రభావం దేశంలోని ప్రజల మీద తీవ్రంగా పడుతుంది.

ప్రతీకార చర్యలుగా సుంకాలను విధించడం, అనుమతులు లేని కార్మికులను వెనక్కి పంపివేయడం, కెనడా, గ్రీన్‌లాండ్, పనామా, గాజా భూభాగాలను స్వాధీనం చేసుకుంటామని ప్రకటించడం, పరిశోధనల మీద ఖర్చులకు కోత పెట్టడం వంటి ట్రంప్ చర్యలకు మీడియా బాగా ప్రచారం ఇస్తోంది. ఇవన్నీ తాత్కాలిక స్వభావం కలిగిన చర్యలే. వీటి వెనుక అమెరికా ఎదుర్కొంటున్న సంక్షోభపు తీవ్రతను కప్పిపుచ్చుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ నిజానికి తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి వుంది. రాబోయే రెండేళ్లలో దాని ఆర్థిక మందగమనం మరింత ఎక్కువ కానుంది. ఇప్పుడు మూడవ ప్రపంచ దేశాలతో జరుగుతున్న చర్చల పర్యవసానంగా అమెరికా వాణిజ్యం ఎంత మేరకు పుంజుకోగలదో వేచి చూడాలి. కాని ఇప్పుడు అమెరికన్ మార్కెట్‌లో నెలకొన్న మాంద్యం, దేశీయ వనరుల, పెట్టుబడుల వృద్ధి బాగా దెబ్బ తినడం చూస్తే అమెరికన్ పెత్తనానికి చివరి రోజులు దగ్గరపడ్డాయని అనిపిస్తుంది. అమెరికాలో కార్మికవర్గం నిజ వేతనాలు బాగా దెబ్బ తినిపోవడం, మరోవైపు కార్పొరేట్లు సూపర్ లాభాలకు పడగలెత్తడం వల్లే డెమొక్రాట్లు ఎన్నికల్లో ఓడిపోయారు. నిజానికి వాళ్ళ దగ్గర రిపబ్లికన్లు ప్రతిపాదించిన మితవాద ఎజెండాకు ప్రత్యామ్నాయమైన ఎజెండా అంటూ ఏదీ లేదు. ఈ రెండు పార్టీల నడుమ ఉన్న విధానపరమైన తేడా దాదాపు శూన్యం. నిస్సహాయులమై పోయామని భావిస్తున్న అమెరికన్ పౌరులకు ట్రంప్ ప్రకటించిన రక్షణాత్మక విధానాలు ఒకింత ఆశను కల్పించాయి. ఆ ఆశను నిలబెట్టుకోడానికే ట్రంప్ ఇప్పుడు తాను అమెరికన్ పరిశ్రమలను, అమెరికన్ కార్మికుల ఉద్యోగాలను కాపాడేందుకు పాటు పడుతున్నట్టు నమ్మించడానికి ప్రయత్నిస్తున్నాడు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో న్యూ డీల్ పేరిట కీన్షియన్ విధానాలు అమలైన కాలంలో అమెరికన్ కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు, సదుపాయాలు గత ఏభై ఏళ్ళ కాలంలో క్రమంగా కరిగిపోయాయి. గత రెండు దశాబ్దాల కాలంలో కార్మికుల నిజవేతనాలు బాగా పడిపోయాయి. కార్పొరేట్ల లాభాలు బాగా పెరిగాయి. ఇప్పుడు దిగుమతుల మీద అమెరికా విధిస్తున్న అదనపు సుంకాల వలన దేశీయంగా ఉత్పత్తి అయ్యే సరుకులకు డిమాండ్ కొంతమేరకు పెరిగి కొన్ని ఉద్యోగాలు కలగవచ్చు. కాని అదనపు సుంకాల వలన దిగుమతి అయే సరుకుల ధరలు పెరుగుతాయి. దాని భారం మళ్ళీ కార్మిక వర్గం మీదనే పడుతుంది. అప్పుడు వారి జీతాలను గనుక పెంచితే అమెరికన్ ఉత్పత్తుల ధరలు పెరిగి వాటి డిమాండ్ తగ్గుతుంది. దాని వలన ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. ఒకవేళ జీతాలను పెంచకపోతే కార్మికవర్గం సంక్షోభ భారాన్ని నేరుగా మోయవలసి వస్తుంది. ఏది జరిగినా దెబ్బ తినిపోయేది కార్మికవర్గమే. ఇప్పుడు కార్మికవర్గం ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ చూసినా కార్పొరేట్ల దోపిడీకి బలైపోవడమే కనిపిస్తోంది. ఆ కార్పొరేట్లు స్వదేశీయులా, లేక బహుళజాతి సంస్థలా అన్నదానితో నిమిత్తం లేదు. అయితే ప్రభుత్వాలు మాత్రం 'జాతీయ ప్రయోజనాలు' అన్న ముసుగులో ఈ కార్పొరేట్ల దోపిడీని ప్రజలు గమనించకుండా దాచిపెడుతున్నాయి.

# సంస్కృతి ప్రతిరూపాలు అన్నమాచార్యుడు

దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు (మే 9, 1408 - ఫిబ్రవరి 23, 1503) తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచు కున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్ఛ స్థితిలో ఉండగా, నారాయణ సూరి - లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా ''అన్నమయ్య'' అని నామకరణం గావించారు. ''అన్నమయ్య'', "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడం లో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద,


చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు.అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం.

అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వ్మాయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

# మూర్ఛరోగం పట్ల అవగాహన ఏదీ?

ప్రపంచవ్యాప్తంగా 26 మార్చి రోజున "ప్రపంచ మూర్ఛరోగ అవగాహన (లేదా ప్రపంచ పర్పుల్ డే) దినం" నిర్వహించడం జరుగుతోంది. ఎపిలెప్సీ లేదా మూర్ఛరోగ లేదా కాకిసోమాల వ్యాధి పట్ల సామాన్యులకు అవగాహన కల్పించే వేదికగా 26 మార్చి 'వరల్డ్ పర్పుల్ డే' నిర్వహించడం జరుగుతోంది. ఈ వేదికగా పౌర, ప్రభుత్వ సంఘాలు/సంస్థలు ఊదా రంగు వస్త్రాలు లేదా బాడ్జీలను ధరించి తమ సంఘీభావాన్ని మూర్ఛ రోగ బాధితులకు తెలియజేస్తారు. విశ్వవ్యాప్తంగా 65 మిలియన్ల ఎపిలెప్సీ రోగులు ఉన్నారని, వీరిలో 80 శాతం అభివృద్ధి చెందుతున్న అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లోనే ఉన్నారని తేలింది. ప్రతి 26 అమెరికన్లలో ఒకరికి తన జీవితకాలం ఎపిలెన్స్ వచ్చే అవకాశం ఉందని ఉందని తేలింది. ఎపిలెప్సీ రుగ్మత కలిగిన స్త్రీ పురుషులు పూర్తి జీవితాన్ని అనుభవించే అవకాశాలే ఎక్కువ. కొన్ని కేసుల్లో అకాల మరణాలు కూడా చోటు చేసుకోవచ్చు. ఎపిలెప్సీ వ్యాధి నయం కావడానికి చికిత్స, మరిజ్వానా లేదా కన్నాబిస్ ఆధారిత మందులను వినియోగిస్తారు. కొన్ని సందర్భాల్లో ఎలాంటి చికిత్సలు కూడా పని చేయవని తెలుసుకోవాలి. మూర్ఛరోగ లక్షణాలుగా అసాధారణ ప్రవర్తన, స్పృహ కోల్పోవడం, తాత్కాలిక గందరగోళం, నిశ్చేష్టులు ఉండడం, కాళ్లు చేతుల కదలికల నియంత్రణ లేకపోవడం, భయపడడం, ఉద్రేక పడడం, అధిక జ్వరం, తలకు గాయాలు, రక్తంలో షుగర్ లెవల్స్ పడిపోవడం, ఆల్కహాల్ అలవాటు ఒకేసారి మానేయడం లాంటి లక్షణాలు బయట పడతాయి. సరైన చికిత్స అందుబాటులో లేని ఎపిలెప్సీ రుగ్మత అన్ని వయస్సుల వారిలో కనిపిస్తుంది. మహిళల కంటే పురుషులలో ఈ రోగం అధికంగా నమోదు అవుతున్నది. కేంద్ర నాడీమండల మెదడు సంబంధిత రుగ్మతల్లో మూర్ఛ రోగం 4వ అతి ముఖ్యమైనదిగా గుర్తించబడింది. భారత్‌లో 10 మిలియన్లకు పైగా మూర్ఛ రోగులు ఉన్నట్లు అంచనా. పేదరికం, సాంప్రదాయ నమ్మకాలు, అపోహలు, ఆరోగ్య కేంద్రాల కొరత, సుశిక్షితులైన సిబ్బంది లేకపోవడం, ఆంటీ-ఎపిలెప్సీ ఔషధాల పట్ల అవగాహన లేకపోవడం లాంటి కారణాలతో మూర్ఛ వ్యాధిగ్రస్తుల సంఖ్య దినదినం పెరుగుతోంది. మెదడుకు గాయాలు, బ్రేయిన్ ట్యూమర్లు, సూక్ష్మజీవులు సోకడం లాంటి లక్షణాలతో ఎపిలెప్సీ మెదడుకు సంబంధించిన వ్యాధిగా గుర్తించారు. ఎపిలెప్సీల్లో 25 శాతం నివారించదగినవిగానే గుర్తించబడ్డాయి. తలకు గాయాలు కాకుండా చూసుకోవడం, గర్భిమలోనే రోగాన్ని గుర్తించడం లేదా గర్భిణీలు తగు వైద్య చికిత్సలు తీసుకోవడం, జ్వరంలో ఉష్ణోగ్రత పెరగకుండా చూసుకోవడం, బిపీ/షుగర్/స్థూలకాయ సమస్యలు లేకుండా చూసుకోవడం, పొగాకు/ఆల్కహాల్ దురలవాట్లకు దూరం జరగడం, మెదడుకు సూక్ష్మ జీవులు సోకకుండా చూసుకోవడం లాంటి చర్యలతో మూర్ఛరోగం కొంత వరకు అదుపు చేయవచ్చు. మూర్ఛవ్యాధి పట్ల కుటుంబ సభ్యులు, యువత, సామాన్య ప్రజల తగు అవగాహనను పొంది, రోగులకు ధైర్యాన్ని నూరి పోయడం, అపోహలను తుడిచేయడం లాంటివి చేయవచ్చు. అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత అధికంగా ఉన్న భారత్ లాంటి దేశాల్లో ఎపిలెప్సీ కేసులు అధికంగా నమోదు అవుతున్నాయి. ఇలాంటి ప్రమాదకర మూర్ఛ రోగాన్ని ముప్పేట దాడి చేసి పొలిమేరలు దాటే వరకు తరిమేద్దాం, ఎపిలెప్సీ కానరాని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

# అక్కినేని, దుక్కిపాటిల అనుబంధం



దుక్కిపాటి మధుసూదనరావు ( జూలై 17, 1917 మార్చి 26, 2006) కు తెలుగు సినిమాతో 1940 నుంచే అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు సినీ జీవితాన్ని ప్రభావితం చేసిన అతి ముఖ్యుల్లో దుక్కిపాటి ఒక్కరు. అక్కినేనికి చిత్రసీమలో మార్గదర్శిగా నిలచి ఆయన నటునిగా సినీ చరిత్రలో నిలచి పోయేలా చేయడంలో ప్రధాన భూమిక పోషించారు దుక్కిపాటి. అన్నపూర్ణ పిక్చర్స్ పతాకంపై సినిమాలు సిర్మించిన ప్రముఖ తెలుగు నిర్మాత. దుక్కిపాటి 1951సెప్టెంబరు10వ తేదీన అక్కినేని నాగేశ్వరరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, కొరటాల ప్రకాశరావు టి.వి.ఎ.సూర్యారావు లతో కలసి అన్నపూర్ణ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థను స్థాపించి, మొదటి ప్రయత్నంగా "దొంగరాముడు" సినిమాను తీశారు. దుక్కిపాటి తనని అమ్మకన్నా మిన్నగా పెంచి పోషించిన సవతితల్లి అన్నపూర్ణ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించారు. దానికి అక్కినేని నాగేశ్వరరావుని ఛైర్మన్ ను చేశారు. కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా పెయ్యేరు గ్రామంలో దుక్కిపాటి మధుసూదనరావు జూలై 27, 1917 న సంపన్న వ్యవసాయ కుటుంబంలో గంగాజలం, సీతారామస్వామి దంపతులకు జన్మించారు. బందరు నోబుల్ కళాశాలలో బి.ఏ చదివారు. ఆంధ్రా యూనివర్సిటీ స్థాయిలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించారు. చదువు పూర్తి చేసుకున్న దుక్కిపాటి, తాను కార్యదర్శిగా ఎక్సెల్సియల్ క్లబ్బు అనే నాటక సంస్థను ప్రారంభించారు. కోడూరి అచ్చయ్య, ఎం.ఆర్.అప్పారావు వంటి మిత్రులతో కలసి ఆ క్లబ్బు పక్షాన నాటకాలు విరివిగా ప్రదర్శించారు.ఎక్సెల్సియల్ క్లబ్లులో దుక్కిపాటితో పాటు పెండ్యాల, బుద్ధిరాజు శ్రీరామమూర్తి వంటివారు ఉండేవారు. వారి సహకారంతో ఆయన ఆశాజ్యోతి, సత్యాన్వేషణ, తెలుగుతల్లి వంటి సాంఘిక నాటకాలను రాయించి చేపట్టారు. అవి ఘన విజయాలను నమోదు చేసుకున్నాయి. ఆ సమయంలో దుక్కిపాటికి అక్కినేనితో పరిచయం విచిత్రంగా కలిగింది. అప్పటికే అక్కినేని ధర్మపత్ని చిత్రంలో నటించి వెనక్కి వచ్చేశారు. బుద్ధిరాజు శ్రీరామమూర్తి సలహాతో 'విప్రనారాయణ' నాటకంలో దేవదేవి పాత్ర పోషిస్తున్నారు. ఆ నాటక ప్రదర్శన చూసిన దుక్కిపాటి, తమకు కథానాయిక/స్త్రీ పాత్ర లేని లోటు తీరిందని అక్కినేనిని హీరోయిన్ని చేశారు. అలా వారంతా నాటకాల్లో బిజీగా ఉన్నప్పుడే ఘంటసాల బలరామయ్య ఓ రైల్వేస్టేషన్లో అక్కినేనిని చూసి తన సినిమాకు ఆయనే తగిన వ్యక్తి అని నిర్ధారించుకొని చిరునామా తీసుకొన్నారు. తర్వాత గుడివాడకు వచ్చి అక్కినేనికి కబురు చేశారు. దుక్కిపాటి, రామబ్రహ్మం (అక్కినేని సోదరుడు) ఇద్దరూ అక్కినేనిని ఘంటసాల బలరామయ్య వద్దకు తీసుకెళ్లారు. ఆయన వారిని మద్రాసు కొచ్చి 'ప్రతిభ' ఆఫీసులో సంప్రదించ మన్నారు. దుక్కిపాటి, మరో మిత్రుడు సూర్యప్రకాశరావుతో కలసి అక్కినేనిని తీసుకొని మద్రాసులో 'ప్రతిభ' ఆఫీసుకు వెళ్లగా, పేకేటి అక్కినేని స్వాగతించారు. అలా 'సీతారామ జననం'లో అక్కినేని హీరో అయ్యారు. ఆ తర్వాత దుక్కిపాటి, బలరామయ్య, చల్లపల్లి రాజాలతో కలసి గూడవల్లి రామబ్రహ్మం దగ్గరకెళ్లి అక్కినేనిని 'మాయాలోకం'లో చిత్రానికి తీసుకొమ్మని సూచించారు. దుక్కిపాటి మధుసూదనరావు తనని అమ్మకన్నా మిన్నగా పెంచి పోషించిన సవతితల్లి "అన్నపూర్ణ" పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించారు. దానికి అక్కినేని నాగేశ్వరరావుని ఛైర్మన్‌ని చేశారు. ఆ సంస్థ ద్వారా తొలిసారి "దొంగరాముడు" చిత్రం నిర్మించారు.

# గంజాయి నియంత్రణ పై పటిష్టమైన నిఘా ఉంచాలి.

## చట్టబద్ధంగా మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుంది: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా




రామగుండం పోలీస్ కమీషనరేట్ మార్చి25(వుదయం ప్రతినిధి): నెలవారి సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఈరోజు కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది.సిపి గారు మాట్లాడుతూ ... ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలని మంచిగా పని చేసినప్పుడు తప్పుక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి, %ంఎ, ర్% కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ, సిసి కెమెరాలు జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుంది అని అదే ప్రజలతో మంచి సత్సంబంధాలను కొనసాగిస్తే బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుంది అని అన్నారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారుప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలి, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలి. అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుంది అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలి. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించాలి కేసులు నమోదు చేయాలి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఈ సందర్బంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక పై అవగాహన కార్యక్రమం.

## ముఖ్య అతిథిగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్.



పరకాల మార్చి 25 (వుదయం ప్రతినిధి: పరకాల భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక పై అవగాహన కార్యక్రమం బిజెపి పరకాల పట్టణ శాఖ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంతో దేశానికి చాలా మేలు జరుగుతుందని పలుమార్లు ఎన్నికలు నిర్వహించడంతో దేశంపై ఆర్థిక భాగం పడడంతో పాటు సమయం వృధా అవుతుందని అన్నారు. వాటిని తగ్గించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం తేవడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. తరచూ ఎన్నికలు రావడం వలన ఎన్నికల కోడ్ ఉండడంతో ఆయా రాష్ట్రాల అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుంది గతంలో జమిలి ఎన్నికలు అనేవి 1952 నుంచే ఎన్నికలు జరిగినవి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలను మార్చి రాష్ట్రపతి పాలన పెట్టడం తద్వారా దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఎలక్షన్స్ జరుగుతున్నాయి. కాబట్టి ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఒకే దేశం ఒకే ఎన్నిక ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని భారతీయ జనతా పార్టీ ఆశిస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, బిజెపి నాయకులు మార్త రాజభద్రయ్య, చందుపట్ల రాజేందర్ రెడ్డి, బెజ్జంకి పూర్ణ చారి, కుక్కల విజయకుమార్, మార్త బిక్షపతి, సంగా పురుషోత్తం, దంచనాల సత్యనారాయణ, మారేడుగొండ భాస్కరాచారి, ఆకుల రాంబాబు, బూత్ అధ్యక్షులు మరాఠి నరసింగరావు, ముత్యాల దేవేందర్, సంఘ నరేష్, ఉడుత చిరంజీవి, బీరం రాజిరెడ్డి, గాజుల రంజిత్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు..

# క్యాన్సర్ బాధితుడి మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు అండగా ఉంటానని భరోసా



జయశంకర్ భూపాలపల్లి మార్చి 25(వుదయం ప్రతినిధి) క్యాన్సర్ బాధితుడి మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కన్నీళు ల పెట్టుకొని బాధితునికి అన్ని విధాలుగా అన్నగా అండగా ఉంటానని మంత్రి శ్రీధర్ బాబు భరోసా కల్పించారని స్థానిక నాయకులతోపాటు బాధితుని కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు సార్, నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలని కలగన్నా నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సార్ క్యాన్సర్ తో పోరాడుతున్న ఓ యువకుడి మాటలివి వింటే మనసున్న ప్రతీ మనిషికీ గుండె చెమర్చక మానదు. ఈ మాటలకే మంత్రి శ్రీధర్ బాబు ఏకంగా కన్నీళ్లు పెట్టుకున్నారు అని వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ పెట్టారు భూపాలపల్లి జిల్లా పలమేల మండలం సర్వాయ్ పేట గ్రామానికి చెందిన భౌత్ నితిన్ కాన్సర్ తో బాధపడుతూ, హైదరాబాద్ లోని ఓ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఆసుపత్రికెళ్లి బాధితునికి పరామర్శించారు. నేనున్నానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నితిన్ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న శ్రీధర్ బాబు అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి అతని కోరికను నెరవేర్చారు. సొంతన్నగా వెంట నిలుస్తానని, ఏ అవసరమున్నా నేరుగా నన్ను సంప్రదించండి అంటూ నితిన్ తల్లిదండ్రులకు మంత్రి శ్రీధర్ బాబు ధైర్యం చెప్పారని పోస్ట్ చేశారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయం నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూనే తన నియోజకవర్గంలోని ప్రజలు ఎవరైనా ఆపదలో ఉంటే అరక్షణంలో బాధితుల వద్దకు చేరుకొని నేనున్నానంటూ భరోసా కల్పించే మంత్రి మా శ్రీధర్ బాబు సార్ అని దట్ ఇస్ శ్రీధర్ బాబు అంటూ దుద్దిల్ల కుటుంబ అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి శ్రీధర్ బాబు సేవలను అభినందిస్తున్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన వారికి పక్కా ఇండ్లు ఇవ్వాలి..



పరకాల మార్చి 25 (వుదయం ప్రతినిధి): దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కల్పన కి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా మండలంలోని లబ్ధిదారులందరికీ పక్క ఇండ్లు పంపిణీ చెయ్యాలని భారతీయ జనతా పార్టీ దామెర మండల శాఖ తరపున ఎంపీడీవో కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మరియు దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి,

నియోజకవర్గ కో కన్వీనర్ పిఏసిఎస్ డైరెక్టర్ మాదారపు రతన్ కుమార్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేవైఎం జిల్లా కోశాధికారి సూర చంద్రర్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ కొట్టే రమేష్, కో కన్వీనర్ గండు ముఖేష్, సీనియర్ నాయకులు గువ్వ సాంబయ్య, ఆలేటి పోషాలు, దామెర పృథ్వీరాజ్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ లు ఎక్కలదేవి రమేష్, గోగుల సమ్మిరెడ్డి, గండు పరుశురాం, బూత్ అధ్యక్షులు బి.రమేష్, చెల్పూరి రాజు, గూడూరు శ్రీనివాస్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ పార్లమెంటు పోటీలలో విద్యార్థులకు బహుమతులు!



హనుమకొండ, మార్చి 25(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం( ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇటీవల విశ్వవిద్యాలయం క్యాంపస్ లో నిర్వహించిన జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు రెండవ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి ఎన్ఎస్ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కనకయ్య, డాక్టర్ చందులాల్ డాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

# ఆర్ట్స్ కళాశాల అధ్యాపకునికి సంస్కృత రత్న పురస్కారం!



హనుమకొండ, మార్చి 25(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సంస్కృత విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న వేదాంతం హరికుమార్ కు విజయవాడలోని విశ్వ జ్యోతి విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి రత్న ఉగాది పురస్కారం 2025. పురస్కారాన్ని అందజేశారు. ఈ మేరకు మంగళవారం ప్రిన్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య. సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో హరికుమార్ ను ప్రిన్సిపల్ జ్యోతి తో పాటు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు సాహిత్య కళా రంగాల లో మంచి ప్రావీణ్యత కలవారు ఉన్నారన్నారు. నిరంతరం పరిశోధన పై దృష్టి కేంద్రీకరించాలని, పని చేసుకుంటూ పోతే ఇటువంటి పురస్కారాలు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్. శ్రీధర్ కుమార్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ కోసం ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన పాటించాలి

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి మార్చి 25(వుదయం ప్రతినిధి) రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పన్నం కాకుండా ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన పాటించాలని నిర్దేశిత సమయంలోనే ఇసుక లారీలు రోడెక్కాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఇసుక లారీలకు జాతీయ రహదారిపై అనుమతి లేదని, హోల్డింగ్ పాయింట్స్ లో చెక్పోస్టుల్లో ఇసుక లారీలు నిలిపిఉంచి, సమయపాలన ప్రకారం నడుచుకోవాలని వెల్లడించారు. ఇసుక లారీల ట్రాఫిక్ నియంత్రణకు రేగొండ కాటారంలో రెండు చెక్పోస్ట్ మరియు హోల్డింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని రేగొండలో ఎంట్రీ ( ఖాళీ ) లారీలు, కాటారంలో ఇసుక లోడ్ లారీలు, పోలీసుల నిర్దేశిత సమయపాలన ప్రకారం నడుచుకోవాలని, ఉదయం, సాయంత్రం సమయపాలన పాటించాలని అన్నారు. రోడ్డుపై వాహనాలు ఆపి ఉండడం మూలంగా ప్రమాదాలు జరుగుతుండడంతో పాటు, ట్రాఫిక్ జామ్ అవుతుందని, రోడ్డుపై ఇసుక లారీలు పార్కింగ్ చేయకుండా 24 గంటలు పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేశామని ఎస్పీ గారు పేర్కొన్నారు. అలాగే లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాల నివారణ, ఓవర్ స్పీడ్, పార్కింగ్ విధానం తదితర అంశాల అంశాలపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు జిల్లాలో కట్టుదిట్టంగా ట్రాఫిక్ నిబంధనలను అమలు చేస్తున్నామని, ఇసుక లారీ డ్రైవర్లు సైతం పోలీసులకు సహకరించాలని కోరారు.

# సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్ ను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ సత్య శారద



వరంగల్, మార్చి 25(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పట్టణంలోని రంగశాయిపేట యూపీహెచ్ సి ప్రాంగణంలో గల కేంద్ర ఔషధ గిడ్డంగి (సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్) ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔషధాల స్టాక్ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనధికారికంగా విధులకు గైరుహజరైనసూపర్వైజర్ నాగమణి ను, విధులు సక్రమంగా నిర్వహించని ప్యాకర్ చక్రపాణి లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టిజిఎంఐడిసి ను కలెక్టర్ చారవాణి లో ఆదేశించారు.కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, యూపీహెచ్ సి. మెడికల్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టం ఉల్లంఘిస్తే శిక్షార్హులు

## జిల్లా అధ్యక్షుడు బండ శ్రీధర్ రెడ్డి




భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 25 (వుదయం ప్రతినిధి)సింగరేణి మరియు ప్రభుత్వ శాఖలలో సమాచార హక్కు చట్టం అమలు విషయంలో అధికారులు అవలంభిస్తున్న తీరుపై సమాచార హక్కు సాధన స్రవంతి సంస్థ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోడికల ప్రేమ దయాళ్ ఆజాద్ అదికార్ సేన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, ఆర్.టి.ఐ ఆక్టివిస్ట్ కలిసి పలు అంశాలపై చర్చించారని తెలిపారు. పౌర సమాచార అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని ఒక విభాగానికి సంబంధించిన సమాచారన్ని కోరగా పూర్తి స్థాయిలో పరిశీలించకుండా మరొక విభాగానికి పంపడం ద్వారా సరియైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా, పారదర్శ్యకత లోపించే విధంగా బాధ్యత రాహిత్యగా సింగరేణి అధికారులు వ్యవహరించిన తీరు చాలా బాధాకరం అన్నారు. ఆర్. టి. ఐ లోని సెక్షన్ 4(1) బి క్రింద బహిర్గతం చేయవలసిన సమాచారాన్ని సెక్షన్ 8(1) జె చూపుతూ సమాచారాన్ని దాటివేసే ధోరణిలో ప్రజా సమాచార అధికారులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. సింగరేణి సంస్థలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని సంబధిత అధికారులు చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని విభాగాలలో సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు చేయాలని, అమలు చేయని తరుణంలో దానికి సంబంధించిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ను కలిసి సమాచార హక్కు సాధన స్రవంతి సంస్థ తెలియజేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసాలు మురళీ మోహన్ గండ్ర జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్




మార్చి 25 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అర్హులైన అందరికి ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ కి ఇవ్వడం జరిగింది

ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ దమ్మపేటలోని కాలనీలలో అనేక మంది నిరుపేదలకు ఉండటానికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక అనేక బాధలు పడుతున్న పట్టించుకునే నాధుడే లేడని ఏ పార్టీ అధికారంలో ఉన్న వారి సమస్యలు పరిష్కరించడం లేదనిఅన్నారు ఓట్లకు ముందు మీ సమస్యలు పరిష్కరిస్తామని ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత మొఖం సాటేస్తున్నారని అన్నారు గత ప్రభుత్వం అందరికీ డబల్ బెడ్ ద్రుమ్ ఇండ్లు స్తామని చెప్పి పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి ఇవ్వలేదని అన్నారు మల్లారం కాలనీలో నిరు ప్రయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలలో పేదల చేసుకున్న గుడిసెలను దుర్మార్గంగా తొలగించారని తొలగించిన వారికి ఈనాటికీ కూడా ఇళ్ల స్థలాలు చూపించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై ఉన్న ప్రేమ ఏంటో అర్థం అవుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చి 15 నెలలు అయినప్పటికీ ఎక్కడ ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన దాఖలాలు లేవని అన్నారు , అర్హులైన అందరికీ ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గం మాటలతోటి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు తక్షణమే మండల రెవెన్యూ అధికారులు స్పందించి మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారి వద్ద నుండి స్వాధీనం చేసుకొని దమ్మపేటలో ఇళ్ల స్థలం లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనియెడల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వాన ఇళ్ల స్థలాలు లేని పేదల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ధర్నా కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పండూరి వీరబాబు, గంగాధర నాగమణి, దాసరి సుజాత, పి జగదీష్,నాగవల్లి,ఎం దుర్గాప్రసాద్, పి,ఝాన్సీ,పి శివ భారతి, కే నాగమణి తదితరులు పాల్గొన్నారు

# భక్తికి నిదర్శనం హనుమాన్ దీక్ష



నారాయణపేట టౌన్ మార్చ్ 25 (వుదయం ప్రతినిధి)భక్తికి నిదర్శనం హనుమాన్ దీక్ష 41రోజులపాటు మాలదారణ చేసి శ్రీరామనవమి అనంతరం కిష్కింద ఆంజనేయ స్వామికి ఇరుముడి సమర్పించడం మానవ జన్మ కు సుకృతమని గురుస్వామి శరణప్ప చారి అన్నారు. మంగళవారం హనుమాన్ సాయి దేవాలయంలో 28మంది హనుమాన్ మాల దారణ చేపట్టారు. ఈసందర్భంగా కలశపూజ హనుమాన్ చాలిసా పారాయాణం భజన ప్రత్యేక పూజల తో పాటు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో చింత శ్రీకాంత్, ప్రవీణ్ ,సచిన్, అఖిల్, నందు, రాజా, మధు, గణేష్ ,విజయ్ ,అశోక్, శివ ,తేజ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ కీట్స్



హనుమకొండ, మార్చి 25(వుదయం జిల్లా ప్రతినిధి) : పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని టిపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ మూస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో హన్మకొండ 49 వ డివిజన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సీనియర్ నాయకులు రాజ మల్లా రెడ్డి నిరుపేద ముస్లిం కుటుంబలకు రంజాన్ కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ముందస్తుగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆయన కోరారు

# ముస్లిం సోదరులకు రంజాన్ కానుక అందజేసిన కాంగ్రెస్ నాయకులు..



పరకాల మార్చి 25 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం నడికూడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అతి పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ కానుకలను ప్రతి ముస్లిం సోదరులకి అందిస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుడ్లే మలహల్రావు, సమన్వయ సమితి నాయకులు పర్నం మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈర్ల చిన్ని, కోడెపాక ఐలయ్య, రవీందర్ యాదవ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పనికి రావాలి.

## ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు...



పరకాల మార్చి 25 (వుదయం ప్రతినిధి): పరకాల మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న కొత్త ఆహార భద్రత కార్డుల పర్యవేక్షణ కోసం వెళ్లి పరకాలకు వెళ్లు దారిలో మిర్చీ ఏరడానికి వెళ్లి వస్తున్న కూలీలను ఆపి వారికి ఈ నెల 31 వ తేదీన ఆర్థిక సంవత్సరం మగుస్తున్నందున వంద పని దినాలు పూర్తి అవుతుంది కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనికి రావాలని సూచించారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా ప్రజల మేలు కోసమేనని ఒక కుటుంబానికి 100 రోజులు పని చేస్తే రోజుకు మూడు వందల చొప్పున ముప్పై వేలు వస్తాయని మిగతా రోజులు వేరే పని చేసుకునే అవకాశం ఉందని తెలిపారు అలాగే కనీసం 20 రోజులు పని చేస్తే ఆత్మీయ భరోసా కింద 12000 వస్తాయని కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఉపాధి హామీ పనికి రావాలని అన్నారు. వారితోపాటు పంచాయతీ కార్యదర్శి యం. శ్రీనివాస్ కారోబార్ శ్రీనివాస్ వెంట ఉన్నారు.

# వాహనాన్ని ఢీ కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

మంచిర్యాల, మార్చి25(వుదయం ప్రతినిధి): అజాగ్రత్తగా, అపసవ్య మార్గంలో వాహనాన్ని నడుపుతూ మరో వాహనాన్ని ఢీ కొట్టి గాయాలకు కారణమైన మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్కు చెందిన శ్రీధర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. సతీష్ కుమార్ మెకానికల్ గా పనిచేస్తున్నాడు.
ఆయన విధులకు వెళ్లే క్రమంలో శ్రీధర్ తన వాహనంతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సతీష్ కు తీవ్ర గాయాలయ్యాయి.

# ధ్యానం తోనే మానసిక ప్రశాంతత



నారాయణపేట టౌన్ మార్చ్ 25 (వుదయం ప్రతినిధి) ధ్యానం తోనే మానసిక ప్రశాంతతతో పాటు మానసిక నిశ్చలతపొందవచ్చునని ప్రతిఒక్కరు ధ్యానం చేయడం అలవార్చుకోవాలని ప్రముఖ జనరల్ ఫిజి షియన్ గందె కార్తీక్ కుమార్ ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చేర్మెన్ కె సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హార్ట్ ఫుల్ నెస్ సంస్థ,శ్రీ రామ చంద్ర మిషన్ ఆధ్వర్యంలో కృష్ణ గోకులం పాఠశాలలో నిర్వాహకులు గద్దె ఆంజనేయులు పర్యవేక్షణలో నిర్వహించారు. ఉచితంగా ధ్యాన శిభిరంలో 150 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమ్మపల్లి శిరీష చెన్నారెడ్డి, ల్యాబ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిపనులకు కూలీల సంఖ్య పెంచాలి

## జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి....



చంద్రుగొండ, మార్చి25: (వుదయం ప్రతినిధి) ఉపాధిహామి పథకం పనులల్లో కూలీల సంఖ్యను పెంచాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మండల అధికారులను ఆదేశించాడు. మంగళవారం తుంగారం గ్రామంలో ఉపాధిహమి పథకం పనులను ఆయన అకస్మికంగా తనిఖీ చేశాడు. కూలీలతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నాడు. ప్రతి గ్రామంలో రైతులు తమ పంట చేనుల్లో, వ్యవసాయ బోరుబావుల వద్ద ఫారంపాండ్స్ను నిర్మించుకోవాలన్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. కూలీలు పనిచేసే దగ్గర నీడ, మంచినీటిని ఏర్పాటు చేయాలన్నారు. వారం వారం కొలతలు తీయాలన్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకంపై జిపి సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిఓ ఖాన్, టిఏ రాము, జిపి సెక్రటరీలు, పీల్అసిసెంట్లు, పాల్గొన్నారు...

# దామెర పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్



హనుమకొండ, మార్చి 25(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ దామెర పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు పోలీస్ స్టేషన్ సంబంధించిన రికార్డులను, పోలీస్ కమిషనర్ పరిశీలించడం, స్టేషన్ నందు విధులు సిబ్బంది వివరాలతో పాటు, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా ఎలాంటి నేరాలకు సంబంధించి కేసులు నమోదవుతాయని, ఎలాంటి గొడవలు అధికంగా జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు, వారిని ఎలా వారిని తనిఖీ చేసారు, అలాగే స్టేషన్ అధికారి రోజువారి వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నెలకోసారి తప్పనిసరిగా స్టేషన్ అధికారి తప్పని సరిగా రౌడీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తుల ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై చుట్టు ప్రక్కల వారిని ద్వారా అరా తీయాలని, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారికి సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్, ఏఎస్పీ ప్రస్తుతం దామెర స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఏ.ఎస్పీ మనన్‌భట్, పరకాల ఏసిపి సతీష్‌బాబు వున్నారు.

# ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు

- సభా స్థలిని పరిశీలించిన
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచన



హుజూర్నగర్ మార్చి 25 (వుదయం ప్రతినిధి):హుజూర్ నగర్ పట్టణంలో ఉగాది పర్వదినాన 30 వ తారీఖున ఆదివారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజర్ నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ దిగే వద్ద విద్యుత్ స్తంబాలు తొలగించి ఆ లైన్ లో ఉన్నా విద్యుత్ సరఫరా ను వేరే రూట్ లో సరఫరా చేయాలని , హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డు నువేయాలని, బారికేడ్లు నిర్మించాలని తెలిపారు. విఐపి, అధికారుల పార్కింగ్ లను పరిశీలించారు. హెలిప్యాడ్ ను, అప్రోచ్ రోడ్లు 27 వ తారీఖు సాయంత్రం లోపు పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు ఎక్కువ గా వస్తారు కాబట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలాలకి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి,రోలింగ్ ద్వారా చదును చేయాలని, దారి పొడవునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్ లో రెండు దారులు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు. తదుపరి హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్, పార్కింగ్, వి ఐ పి లకు ప్రోటోకాల్,సభవేదిక వద్ద తహసీల్దార్ లకి ఇంచార్జి విధులు కేటాయించామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.
ఎండకాలం కాబట్టి ప్రజలకోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని ప్రతి సెక్టార్ కి ఎంపిడిఓ /ఎంపిఓ ఇంచార్జి గా ఉంటూ పంచాయతీ సెక్రటరీలను సపోర్ట్ గా ఉంచుకుంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సభకు వచ్చిన ప్రజలకి త్రాగునీరు, మజ్జిగ అందజేయాలని తెలిపారు. అధికారులు ఐడి కార్డులు ధరించాలని అన్నారు.
సమాచార శాఖ ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ లు శ్రీనివాసులు,
సూర్యనారాయణ, తహసీల్దార్లు నాగార్జున రెడ్డి,కమలాకర్, మంగా, జ్యోతి, కవిత, సైదులు, సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ ధ్రువతార "రామన్న"వర్ధంతి ని ఘనంగా నిర్వహించుకోవాలి.

## -తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు పిలుపు.



కొత్తగూడ మార్చి 25(వుదయం ప్రతినిధి ):ఈ నెల 27వ తేదీన బడుగు బలహీన పేద ఆదివాసీ ప్రజల విముక్తి కోసం మూడు దశబ్దాల పాటు సాయుధ పోరాటం, చేసి ఆదివాసీ జాతి, ప్రజలకు భూమి,నీరు,వనరుల పైన పూర్తి అధికారం ఉండాలని పోరాడిన గోండ్ బొబ్బిలి కొమురం భీమ్ ఆశయం కోసం అటవీ బాట పట్టి సాయుధ యుద్ధం చేసి కంబాల పల్లి ఎనుకౌంటర్ లో అసువులు బాసిన పోరాట దీశాలి అమర యోధుడు కుంజ రాము 20వ వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీలు,పీడిత,పేద ప్రజలు ఈ నెల 27 ఘనంగా నిర్వహించు కోవాలని అదే విధంగా వారి ఆశయం కోసం తుడుందెబ్బ నాయకత్వం పని చేయాలని 1/70,పేసా,అటవీ హక్కుల చట్టం ను పూర్తి స్థాయి లో అమలు చేసేందుకు రాజి లేని పోరాటాలు కొనసాగించేందుకు సిద్ధం కావాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు పిలుపు నిచ్చారు. మంగళవారం గాంధీనగర్ లో ఆదివాసీ యుజన కార్యకర్తల తో సమావేశం అయి ఆదివాసీల సమర యోధుడు రాము వర్ధంతి కి తర్లి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిద్దబోయిన నగేష్,గోపి మూర్తి,లు పాల్గొన్నారు

# ఆశాల అక్రమ అరెస్టులకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




మార్చ్ 25 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో అక్రమంగా ఆశా వర్కర్ల అరెస్టుకు నిరసనగా దమ్మపేట బాలాజీ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఆశ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం హైదరాబాద్ హెల్త్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ అయిన ఆశ వర్కర్లు రాష్ట్ర నాయకత్వం అరెస్టులకునిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లు 18000 వేతనంతో పాటు వారి సంక్షేమానికి తగు చర్యలు తీసుకుంటామని ఆనాటి సమ్మెల టెంట్లవద్దకు వచ్చి అనేక హామీలు ఇచ్చారని. నేడు ఆశ వర్కర్లకు వేతనం 18000 రూ వేతనం ఇవ్వాలని చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని ఉద్యమాల ద్వారా ప్రశ్నిస్తుంటే తట్టుకోలేక కార్మికుల ఇళ్లకు వచ్చి అరెస్టు చేయటం ధర్నాలు కు వెళుతున్న వారిని నిర్బంధించి స్టేషన్లకు తరలించటం సిగ్గుమాలిన చర్యని అన్నారు. ఈ నిరంకుశ పద్ధతులు ప్రజల పట్ల కార్మికుల పట్ల అనుసరస్తే గత పాలకులు కు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వం కు కూడా పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొప్పుల శ్రీను, సునీత, వరదరాని, రజిని, సంధ్య,సుజాత, కుమారి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు, చిన్నారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

## - కార్పొరేటర్ మరుపళ్ళ రవి



వరంగల్, మార్చ్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ జిల్లా, కిలా వరంగల్ మండలం 40వ డివిజన్లోని కాముని పెంటలోన గల అంగన్వాడి సెంటర్ ను కార్పొరేటర్ మరుపల్ల రవి ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగర్భిణీ బాలింతలకు పిల్లలకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం నిత్యవసర వస్తువులను వెనువెంటనే అందించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అంగన్వాడి టీచర్ కు సూచించారు. డివిజన్లోని కాముని పెంటలోని అంగన్వాడి సెంటర్ ను ఆకస్మికంగా వెళ్లి పరిశీలించినారు. అంగన్ వాడి సెంటర్ లో ఉన్న లబ్ధిదారులను అంగన్వాడి పనితీరును, సిబ్బంది యొక్క వ్యవహార శైలిని వారి యొక్క విధి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కోడిగ్రుడ్లు పరిమాణం తక్కువగా ఉన్న చిన్న గుడ్లను ఇస్తున్నారని, అక్కడ కొన్ని కాలం చెల్లిన కోడి గ్రుడ్ల ను ఇవ్వడం వల్ల అ వి ఖరాబ్ అవడం వలన దుర్వాసన రావడం వల్ల గుడ్లను పడేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న బాలామృతం లో ఉన్న పోషక విలువల గురించి వారికి వివరించారు ప్రతి నెల ఆరోగ్య సిబ్బంది ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించబడుతున్నందున అట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లి , పిల్లలను కోరినారు. అంగన్వాడి కేంద్రంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని కార్పొరేటర్ మరుపల్ల రవి సంతృప్తి వ్యక్తం చేశారు అంగన్వాడి టీచర్ గంద్రాతి మణిమాల ఆయా పిన్న మాధవిలు ఉన్నారు.

# న్యాయవాదిని హత్య చేసిన నిందితుడిని ఉరి తీయాలి

- -న్యాయవాదిని చంపితే న్యాయాన్ని చంపినట్లే
- -హత్యను పౌరులు, పౌర సంఘాలు ఖండించాలి
- -ప్రముఖ న్యాయవాది,ఏబిఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్



హనుమకొండ, మార్చి 25(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్రంలో రోజురోజుకు న్యాయాన్ని రక్షించే న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడానికి న్యాయవాదులకు లైసెన్సుడు గనులను ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్)వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ డిమాండ్ చేశారు.

మంగళవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ఏరియాలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని చంపాపేటలో తనతో అక్రమ సంబంధాన్ని పెట్టుకున్న తన ప్రియురాలిని పిలిపించాలని నిందితుడు దస్తగిరి ఎలాంటి తప్పు చేయని న్యాయవాది ఇజ్రాయిల్ ను అతికిరాతకంగా చంపడాన్ని యావత్ సభ్య సమాజానికే సిగ్గుచేటన్నారు. న్యాయవాదిని చంపితే న్యాయాన్ని చంపినట్లేనని, వెంటనే నిందితుడిని ఉరితీయాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సంఘటనను పౌరులు,పౌర సమాజం వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు ముంజాల బిక్షపతి గౌడ్,దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరెగంటి నాగరాజు,నాయకులు తిప్పారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రికార్డుల నిర్వహణ ఇకపై అత్యంత సులభం

## – ఇప్పటికే 76 కోట్ల ఆయుష్మాన్ అకౌంట్స్ క్రియేట్, 50.9 కోట్ల ఆరోగ్య రికార్డులు లింక్

హైదరాబాద్, మార్చి 24, 2025: భారతదేశంలో ఆరోగ్య రికార్డుల నిర్వహణ ఇకపై సులభంగా మారనుంది. ఇప్పుడున్న వ్యవస్థ అత్యంత సవాలుగా ఉంది. అందులో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే, కాగితాలలో ఉన్న రికార్డులు పోవడం, పాడవడం, వేర్వేరు హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్లలో చెల్లాచెదరుగా ఉండటం వల్ల పునరావృత పరీక్షలు తప్పనిసరి ప్రాసెస్ గా మారింది. దీంతో రోగులకు అధికంగా వైద్య ఖర్చులు అవుతున్నాయి. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) ఈ సమస్యలను పూర్తిగా తొలగిస్తుంది. రోగుల ఆరోగ్య డేటాను సురక్షితంగా యాక్సెస్ చేసుకునేలా చేస్తుంది. రోగి అనుమతి ఉన్నప్పుడు మాత్రమే డేటా షేర్ చేయబడే అవకాశం ఉంది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ భారత ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థను డిజిటల్ విధానంతో మారుస్తుంది. మార్చి 2025 నాటికి 76 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతాలు క్రియేట్ అయ్యాయి. 50.9 కోట్ల ఆరోగ్య రికార్డులు లింక్ చేశారు. ఇది కాగిత రహిత, రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ వైపు అతిపెద్ద ముందడుగుగా చెప్పవచ్చు.




ఈ మిషన్‌లో కీలకంగా చెప్పాల్సినది ఏమనగా.. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతా, ఇది 14 అంకెల యునిక్ నెంబర్. ఇది రోగుల వైద్య రికార్డులను హాస్పిటల్స్, క్లినిక్‌లు, ల్యాబ్‌లు వంటి ఆరోగ్య సంస్థల మధ్య లింక్ చేస్తుంది. దీని ద్వారా రోగులు షీట్లు తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. అవసరమైనప్పుడు పూర్తి వైద్య చరిత్రను హెల్త్‌కేర్ ప్రొవైడర్లు సులభంగా యాక్సెస్ చేసుకోవచ్చు. ఇందులో గోప్యత, భద్రత, ప్రాధాన్యత సంప్రదాయ వైద్య డేటా బేస్‌లతో పోలిస్తే.. ఏబీడీఎంలో ఆరోగ్య రికార్డులు కేంద్రంగా నిల్వ చేయబడవు. దీనికి బదులుగా రోగి డేటా ఆయా వ్యక్తుల దగ్గర లేదా ఆరోగ్య సంస్థల వద్ద భద్రంగా ఉంటుంది. ఈ డేటా రోగి అనుమతితో మాత్రమే షేర్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఇది రోగికి వ్యక్తిగత ఆరోగ్య సమాచారంపై పూర్తి నియంత్రణ ఉంటుంది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా రోగులు తమ ల్యాబ్ ఫలితాలు, ప్రిస్క్రిప్షన్లు, చికిత్సా ప్రణాళికలను ఏబీడీఎం అధీకృత పర్సనల్ హెల్త్ రికార్డ్ (పీహెచ్‌ఆర్) యాప్‌ల ద్వారా తక్షణమే యాక్సెస్ చేసుకోవచ్చు. ముఖ్యంగా దీనిని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, దీర్ఘకాలంగా చికిత్స పొందుతున్న వారు ప్రయోజనం పొందుతారు. రోగులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆరోగ్య సమాచారాన్ని తక్షణమే హాస్పిటల్స్, ఫార్మసీలతో పంచుకోవచ్చు. దీని ద్వారా హాస్పిటల్స్ లో వేచి ఉండే సమయం తగ్గుతుంది. ఫార్మసీల్లో మందులు కొనుగోలు చేయడం వేగవంతం అవుతుంది. పేపర్ వర్క్ తగ్గుతుంది. డాక్టర్ అపాయింట్‌మెంట్ మరింత సౌకర్యవంతం అవుతుంది. రోగుల వైద్య చరిత్ర కేవలం కొన్ని సెకండ్లలోనే డాక్టర్లకు అందుబాటులోకి వస్తుంది. దీని వల్ల పునరావృత పరీక్షల అవసరం తగ్గుతుంది. తప్పిదాలు ఉండవు. అధిక ఖర్చులు తగ్గించవచ్చు. వైద్యులు కచ్చితమైన డయాగ్నోసిస్, సమర్థవంతమైన చికిత్స అందించగలరు. ఏబీహెచ్‌ఏ నమోదు ప్రక్రియ కేవలం ఐదు నిమిషాలలో పూర్తవుతుంది. తర్వాత ఏదైనా ఏబీడీఎం అధీకృత పీహెచ్‌ఆర్ యాప్ ద్వారా వైద్య రికార్డులను లింక్ చేయాలి. తద్వారా ఆరోగ్య సేవలను సులభంగా యాక్సెస్ చేయవచ్చు.

## కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు బోధించారు.




హైదరాబాద్,మార్చి25(వుదయం ప్రతినిధి): మంగళ వారం కూకట్ పల్లి మండలంలోని బృందావన్ కాలనీలో కుత్బుల్లాపూర్ కు నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణే పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్ళాలని కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో కలెక్టరు ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. భోజన శాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. రంజాన్ మాసం ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న విద్యార్థులకు బలవర్థకమైన పౌష్టికాహారాన్ని అందించాలని కలెక్టరు సూచించారు. స్టోర్ రూం లోని వంట సామాగ్రిని పరిశీలించి తడి తగలకుండా నిలువ చేయాలన్నారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు భవిష్యత్తులో చదువుకునే కోర్సులపై మార్గదర్శకం అందిస్తూ వారికి అవసరమైన స్టడీ మెటీరియల్లు అందుబాటులో ఉంచాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాల భవనానికి చెల్లించే అద్దెలో 5 శాతం మినహాయించి అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులను చేయించుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు.

అనంతరం ప్రక్కనే నిర్వహిస్తున్న బాలానగర్ తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని కూడా కలెక్టరు సందర్శించారు. అక్కడ కూడా విద్యార్థులతో మాట్లాడి వారికి మిగిలిన పరీక్షలు కూడా బాగా వ్రాయాలని మంచి మార్కులు సాధించాలని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ కాంతమ్మ, కూకట్ పల్లి తహసీల్దారు స్వామి, కాలేజీ ప్రిన్సిపల్ మాధవిలత, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ కేంద్రంగా నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్. భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్

సంగారెడ్డి జిల్లా, /అమీన్పూర్ మున్సిపాలిటీ మార్చి25(వుదయం ప్రతినిధి): పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో వనిచేస్తున్నామని వటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల అమీన్పూర్ కేంద్రంగా నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు అయిందని ఆయన తెలిపారు. అమీన్పూర్ మున్సిపాలిటీ తో పాటు తో పాటు రామచంద్రాపురం పరిధిలోని డివిజన్లు, మున్సిపాలిటీలు నూతన పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయని తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం..మంగళవారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్



పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల పాత గ్రామపంచాయతీ భవనాన్ని వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలించారు. శాఖ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీజడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎక్సైజ్ సిఐ పరమేశ్వర్ గౌడ్, సత్యనారాయణ, ఏఈ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో కుల వివక్ష పై ప్రతిఘటిద్దాం




మధిర,మార్చి25(వుదయం ప్రతినిధి) అంబేద్కర్ స్ఫూర్తితో కుల వివక్ష, అంటరానితనంపై ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ఎస్సీ కాలనీలో సగ్గుర్తి సంజీవరావు అధ్యక్షతన కేవీపీఎస్ మండల మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మనోహర్ పాల్గొని ప్రసంగిస్తూ మహనీయుల మాసమైన ఏప్రిల్ నెలలో పూలే, అంబేద్కర్ ల స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై కుల వివక్ష రూపాలపై ప్రత్యక్షంగా ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ గ్రామాలలో పట్టణాలలో దళితులపైన అనగారిన వర్గాల పైన కుల వివక్ష దాడులు హత్యలు అత్యాచారాలు కొనసాగడం అత్యంత హేయనీయమని వారు పేర్కొన్నారు. మహనీయులు అందించిన మార్గదర్శనంలో సామాజిక పోరాటాలలో యువత కలిసి రావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో పాలిస్తున్న మతోన్మాద బిజెపి పార్టీ రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు విఘాతం కల్పిస్తున్నారని, భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకు, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు కొరకు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస పథకం కింద రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఇందిరమ్మ అభయహస్తం కింద 12 లక్షల రూపాయలు ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 20మందితో కెవిపిఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక మండల అధ్యక్ష, కార్యదర్శులుగా నెమలికంటి బాలశౌరి, సగ్గుర్తి సంజీవరావు లతో పాటు మరో 18 మందితో నూతన మండల కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ రావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్, మండల నాయకులు నెమలి కంటి బాల శౌరి, బెతి శ్రీనివాస్ రావు, మారబత్తుల రాణి, ఎమ్మెల్యమ్మ, చింతిరాల దేవకర్ణ, నంద్రు ప్రకాశం, పురుషోత్తం, యోహాను, పోతయ్య, మల్లేశ్వరి, కోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి మార్చి 25(వుదయం ప్రతినిధి) వేసవిలో త్రాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను అదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్రాగునీరు,సాగు నీరు, ఉపాది హామీ పథకం అమలు,ఎల్ ఆర్ ఎస్,ఇంటి పన్నులు వసూలు ,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల మంజూరు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం.పీ.డి.ఓ లు, ఎంపీఓ లు, ఏ పీఓ లు,మిషన్ భగీరథ ఏ.ఈ లు,డి.ఈ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల లో అధికారులు క్షేత్ర స్థాయిలో పంచాయితీ సెక్రటరీల ద్వారా పరిశీలించి నివేదికలు తయారు చేసి అందించాలి, మండల స్థాయిలో అధికారులు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి త్రాగు నీటి సమస్య లాపి నివేదికలు అందించాలని తెలిపారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాను అందించాలని ఎక్కడైనా త్రాగు నీటి సమస్య తలెత్తితే అధికారులు ముందుగానే ప్రజలకు తెలియజేయాలి అని గ్రామాలలో బోర్లు,చేతి పంపులు పని తీరును పరిశీలించాలని సమస్యలు ఉన్న చోట మరమ్మత్తులు చెయ్యినచాలను పేర్కొన్నారు. సాగు నీరు సమస్య తలెత్తకుండా చూడాలని క్షేత్ర స్థాయిలో పరిశీలించి కలువలు ,చెరువులు నుండి సాగవుతున్న పంటలకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎలాంటి సమస్య ఉన్నా పై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు సరైన పనిదినాలు కల్పించాలని కూలీలకు 5రోజులలో డబ్బు చెల్లించాలని ఉదయం సాయంత్రం పని దినాలు కల్పించాలని నిర్దేశిత టార్గెట్ ను సాధించాలని తెలిపారు. 31 మార్చి కల్ల అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ మందికి పని కల్పించాలని తెలిపారు. ఎంపీడీవో లు పంచాయితీ సెక్రటరీ ల తో సమన్వయ పరుచుకుంటూ టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. సగ్రిగేషన్ షెడ్ లను ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ గురించి ప్రభుత్వం కొత్త జి ఓ ఇవ్వడం జరిగింది మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ డబ్బు చెల్లించిన వారికి 25 శాతం మాఫీ ఉంటుందని ఎల్.ఆర్.ఎస్ చెల్లించిన వెంటనే అధికారులు వెరిఫికేషన్ కు వెళ్లాలని తెలిపారు. కాటారం మండలంలో అత్యధిక దరఖాస్తులు ఉన్నాయని వెంటనే వాటిని పరిశీలించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఇంటి పన్నులు వసూలు హేపట్టలని ఇప్పటి వరకు జిల్లాలో 91 శాతం ఇంటిపనులు వసూలు చేశారని మిగిలిన అన్ని ఈనెల 31 వటేది వరకు పూర్తి చేయాలనీ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం ను త్వరిత గతిన చేపట్టాలని మంజూరైన ఇల్ల నిర్మాణం పనులు మొదలు పెట్టాలని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న గ్రామాలలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మంజూరైన ప్రతి ఇంటికి మార్కింగ్ చేయించాలని ఇంటి నిర్మాణం చేపట్టి పునాది నిర్మించగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడతాయని తర్వాత మిగిలిన పనులు చేపట్టాలని తెలిపారు. మిగిలిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని సాంకేతిక సమస్యలు పరిష్కలరినాచాల్ని ఆదేశించారు. ఏప్రిల్ 1వ తేది నుండి ప్రభుత్వం సన్న బియ్యం అందించబోతుందని నూతన రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులును క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయితీ కార్యదర్శులకు రేషన్ కార్డుల వెరిఫికేషన్ కోసం తయారు చేసిన ప్రత్యేక మొబైల్ యాప్ గురించి శిక్షణా ఇచ్చి యాప్ ద్వారా చేయాలని తెలుసుకున్నారు. గ్రామ సభ ప్రజా పాలన సభలలో వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణ రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నళిని, మిషన్ భగీరథ ఈ ఈ మణిక్యాల రావు, డిఆర్డిఓ నరేష్, ఇరిగేషన్ ఈఈలు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.


## పల్లె దవాఖానాలలో ఒపి పేషంట్ల సంఖ్యను పెంచేలా పల్లె దవఖానాలో అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం




మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా మార్చి25(వుదయం ప్రతినిధి): మంగళవారం కూకట్ పల్లి మండలంలోని హౌజింగ్ బోర్డు 4వ ఫేజ్ లో గల పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు వైద్య సేవలందించేందుకు మెడికల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఉండాలని, పల్లెదవఖానాలో వెంటనే మెడికల్ ఆఫీసర్లను నియమించాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ను కలెక్టరు ఆదేశించారు. పల్లె దవాఖానాను పరిశీలించి రోజుకు ఎంత మంది ఓపి పెషంట్లు వస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒపి పేషంట్ల సంఖ్యను పెంచేలా పల్లె దవాఖానా అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. పల్లె దవాఖానాలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పల్లె దవఖానాలలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేసారు. రోజుకు ఎంత మంది రక్తపరీక్షలకు నమూనాలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. మందుల గదిని పరిశీలించి మందుల నమోదు రిజిష్టర్లను, పేషంట్లకు మందులు అందించిన రిజిష్టర్లను తనిఖీ చేసి గత నాలుగు నెలలుగా పేషంట్లకు మందులు ఇచ్చిన రికార్డుల నమోదు సరిగా లేదని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం కలెక్టర్ కూకట్ పల్లి లోని బాలాజీ నగర్ బస్తీ దవాఖానా ను తనిఖీ చేసి, అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ఎంత మంది ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు అందించే సేవలను మెరుగు పరిచి మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారుఆసుపత్రిని తనిఖీ చేస్తూ ల్యాబ్ రిజిస్టర్లను,రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేక విభాగానికి సంబంధించిన వ్యాధితో వచ్చే పేషెంట్లకు ఏవిధంగా ట్రీట్మెంట్ ఇస్తున్నారని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఏవిధంగా టెలిమెడిసిన్ అందిస్తున్నారని కంప్యూటర్లో పరిశీలించారు. ప్రతిరోజు ఒపి పేషంట్ల నమోదును, వారికి అందించే వైద్య సేవల వివరాలను ట్యాబ్ లో పరిశీలించి, ప్రతిరోజు తనకు నివేదికలు పంపాలని కలెక్టరు డిఎంఅండ్ హెచ్ఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరీ, కూకట్ పల్లి తహసీల్దారు స్వామి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్స్ ను వెంటనే అందిస్తాం

## ఎం.ఆర్.ఓ ఆర్ రాంబాబు



మధిర,మార్చి25(వుదయం ప్రతినిధి) మండలంలోని ఎం పి యు పి ఎస్ రాయపట్నం పాఠశాలలో జరిగిన డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మధిర మండల ఎం.ఆర్.ఓ.ఆర్ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఏ సర్టిఫికెట్స్ అవసరమైన వెంటనే అందిస్తామని తెలిపారు. రాయపట్నం పాఠశాలలో 19 మంది విద్యార్థులకు ఆధార్ కార్డులు లేవు, వారు ఆధార్ సెంటర్ కి వెళ్తే డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ ఉంటేనే ఆధార్ వస్తుందని తెలిపారు. స్థానిక పాఠశాలలో ఎస్ జి టి గా పనిచేసే జల్లా విశ్వనాథం సహా ఉపాధ్యాయులు మహేంద్ర కుమార్, రాజకుమారి ,జనార్దన్ రెడ్డి ల సహకారంతో డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ ప్రాసెస్ పూర్తిచేసి ఎంఆర్ఓ,

ఎండిఓ ల సహకారంతో 19 మంది విద్యార్థులకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ మంజూరు చేపించారు. ఆ సర్టిఫికెట్స్ ను మంగళవారం స్థానిక ఎం ఆర్ ఓ, ఎండిఓ, ఎంఈఓ ల చేతుల మీదుగా వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఎంఆర్ఓ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి మంచి ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ లో ఏ దళారుల్ని నమ్మవద్దని డైరెక్ట్ గా అప్లై చేసుకుని సర్టిఫికెట్స్ పొందవచ్చునని తెలిపారు. ఎండిఓ బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులే మీకు సర్టిఫికెట్స్ తెప్పించడం చాలా ఆనందించదగిన విషయమని తెలిపారు. ఎవరికీ ఏ అవసరం ఉన్నా వెంటనే తీరుస్తామని మేము ప్రజల కోసమే పని చేస్తున్నామని తెలిపారు. ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాల చాలా పరిశుభ్రంగా ఉన్నదని అన్ని వసతులు ఉన్నాయని మండలంలోని రాయపట్నంలో మధ్యాహ్న భోజనం చాలా రుచిగా బాగుంటుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల అంతిమ లక్ష్యం విద్యార్థులు చక్కగా చదివి జీవితంలో స్థిరపడటమేనని తెలిపారు. 19 మంది విద్యార్థులకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ తెప్పించిన విశ్వనాథం కు వారికి సహకరించిన మహేంద్ర కుమార్,

రాజాకుమారి, జనార్దన్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాను ప్రకాష్, ఉపాధ్యాయులు అజయ్ కుమార్, విజయ మేడం,అర్జున్ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ డి, గొల్లగూడెం, విద్యార్థిని, జావలిన్ త్రో లో కాంస్య పథకం



మార్చ్ 25 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఆశ్రమ పాఠశాల దుర్గం గొల్లగూడెం, ని, కీ, చెందిన విద్యార్థులు రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, కొల్లూరు, గౌడియ స్పోర్ట్స్ స్కూల్స్ లో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా మడకం కృష్ణవేణి గుర్రం పావని పాల్గొన్నారు పోటీలలో భాగంగా జావలిన్ త్రో లో మడకం కృష్ణవేణి కాంస్య పథకం పొందారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయురాలు కురసం వాణి, వార్డెన్ కొండ్రు శ్యామల, పెంటయ్య, సీతారాం, రమేష్, అరుణ, సౌమ్య,పాపయ్య భాస్కరరావు, శ్రీదేవి,సువర్ణ, హనుమంతు, రాజేష్, సురేష్, ముత్యాలరావు, నాగేంద్రమ్మ, వీరు విద్యార్థిని శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు

## విద్యుత్ షాక్‌తో జేఎల్ఎం గాయాలు

లక్షెట్టిపేట, మార్చి 25 (వుదయం ప్రతినిధి): విద్యుత్ షాక్‌తో జూనియర్ లైన్‌మాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన లక్షెట్టిపేట పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా లో మంగళవారం చోటుచేసుకుంది. జూనియర్ లైన్మెన్ రాజమౌళి చౌరస్తా వద్ద ఉన్న కరెంటు స్తంభం ఎక్కి మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై స్తంభం పైనుంచి కిందకు పడి కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కు ఆసుపత్రికి తరలించారు.

## విధులు బహిష్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు

మార్చి 25 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు విధులు బహిష్కరించడం జరిగింది సోమవారం రోజు హైదరాబాదులో లాయర్ ఇజ్రాయిల్ పై కిరాతకంగా చేసిన హత్యనీ ఖండిస్తూ చట్టపరమైనటువంటి చర్యలు నేరస్తులపై తీసుకొని న్యాయవాదులకి రక్షణ కల్పించాలని మరియు గవర్నమెంట్ అడ్వకేట్ రక్షణ చట్టాన్ని ప్రొటెక్షన్ యాక్ట్ ని తొందరగా ప్రవేశపెట్టాలని లాయర్లందరూ ముక్తకంఠంతో ఖండించడం జరిగింది ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## చదువుకున్న పాఠశాలకు సహకారం



లక్షెట్టిపేట, మార్చి 25 (వుదయం ప్రతినిధి) పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి కొత్త కిషోర్ కుమార్ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు లేవని పాఠశాల హెచ్ఎం సునంద తన దృష్టికి తేవడంతో వారి తాత కీర్తిశేషులువొజ్జల చంద్రమౌళి జ్ఞాపకార్థం గా 54 వేల రూపాయలతో టేబుల్లు, బీరువాలు, బ్లాక్ బోర్డులు అందించారు. ఈ సందర్భంగా కొత్త కిషోర్ కుమార్ మాట్లాడుతూ ..... తానుఈ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకొని జెపి మోర్గాన్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నానని తన చిన్ననాటి పాఠశాలలో సౌకర్యాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం సునంద మాట్లాడుతూ.. ఎప్పుడో చదువుకున్న ఇప్పటివరకు గుర్తుంచుకొని విద్యార్థుల కోసం పలు వస్తువులు అందించడం ఆనందం కలిగించే విషయం అన్నారు.

కిషోర్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని మరింత మంది పూర్వ విద్యార్థులు పాఠశాలకు సాయం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగా దాత కొత్త కిషోర్ కుమార్ కు పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే రవీందర్, సుజాత, మాయ, వసంత, సంపూర్ణ, రామ్మోహన్ రెడ్డి, సరిత, స్వప్న పూర్వ విద్యార్థి బృందం నలినీకాంత్, దిగంబర్, శిరీష్, రమేష్, జగదీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరస్తునికి పట్టుకున్న ఊరుకొండ పోలీసులు

### సైబర్ నేరానికి పాల్పడ్డ వ్యక్తికి జైలు శిక్ష

ఊర్కొండ మార్చి25(వుదయం ప్రతినిధి): బీహార్ కు చెందిన సత్యేంద్ర రాయ్ సూర్యాలత కాటన్ మిల్ లో పనిచేస్తున్నాడు. తేదీ 09.11.2023 నాడు %చీూావ్% అనే ఆప్ ద్వారా 125000/- రూపాయలు పోగొట్టుకున్నాడు. ఇది జార?ండ్ రాష్టానికి చెందిన ఎండి. అమిర్ అన్సారీ సైబర్ నేరానికి పాల్పడ్డాడు. అయితే ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ చెసి నేరస్థునికి శిక్ష పడేట్లు చేసాడు. సాక్షాధరాలను పరిశీలించిన మీదట జూనియర్ సివిల్ జడ్జి కల్వకుర్తి %వాప్. జీ%. కావ్య నేరస్థునికి ఒక సంవత్సరం జైలు శిక్ష 2000/- రూపాయల జరిమానా విధించినారు. ఇట్టి కేసులు కల్వకుర్తి %ఎఱ% నాగార్జున, %ూూాూ% మురళీ మోహన్, ఊర్కొండ %వా×% కృష్ణ దేవా, కోర్ట్ కానిస్టేబుల్ కృష్ణ నాయక్.

# 100 పడకల హాస్పిటల్ ను వెంటనే ప్రారంభం చేయాలి

### బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి



ఆలంపూర్ మార్చి 25 (వుదయం ప్రతినిధి)అలంపూర్ చౌరస్తా లో ఉన్నా 100 పడకల హాస్పిటల్ దగ్గర జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి మాజి అధ్యక్షుడు ఎస్.రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాజీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 05-10-2023 నాడు సుమారు 30 కోట్లతో ఏరియా హాస్పిటల్ ప్రారంభం చేసిన నిరుపయోగంగా ఉందని అన్నారు. వాస్తవానికి 120 స్టాఫ్ ఉండాలి కాని కేవలం వాచ్మెన్ మాత్రం ఉన్నారు. ఒక్క డాక్టర్ కూడ లేరని, అలంపూర్ నియోజకవర్గం లో ఉన్న ఏకైక ఏరియా హాస్పిటల్ కాని రోగులకు ఎలాంటి సేవకు నోచుకోలేదు అని అన్నారు. ఎన్ ఎచ్- 44 సమీపంలో, చాలా ప్రమాదాలు జరుగుతున్న రాష్ట్రములో చివరి బార్డర్ లో ఉన్న అటు కర్నూల్ వెళితే మన రోగులను పట్టించు కోవడం లేదు రోగులకు చాలా ఇబ్బందిగా ఉంది అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏరియా హాస్పిటల్ ప్రారంభం చేయాలి, లేని పక్షం లో నియోజకవర్గ ప్రజల తరుపున పోరాటం చేస్తాము అని హెచ్చరించారు. స్థానిక ఎమ్ పి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చొరవ తీసుకొని ఏప్రిల్ 15 లోపు ప్రారంభం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్, స్టేట్ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ శర్మ, అలంపూర్ మండల ఇంచార్జ్ నాగేశ్వర్ రెడ్డి, ఉండవెల్లి మండల అధ్యక్షుడు పిడుగు వెంకటేష్, అలంపూర్ మండల అధ్యక్షుడు గోంగల్ల ఈశ్వర్, మనపాడు మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బి నాగరాజు, వడ్డేపల్లి టౌన్ అధ్యక్షుడు రామకృష్ణ, రాజోలి మండల అధ్యక్షుడు శశి కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రంగస్వామి, మాజీ మండల అధ్యక్షుడు నరసింహ, అదేవిధంగా కార్యకర్తలు రాజశేఖర్, మధురవాణి, జగన్మోహన్ రెడ్డి, సుధాకర్ యాదవ్, రవికుమార్, దాన రెడ్డి, దాస నరసింహ, సాయి బాబా, మల్లికార్జున్, రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప, ఉపేందర్, గోపి ,బాలకృష్ణ తదితరులు పాలుగోన్నారు

# కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పై ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు





రామకృష్ణాపూర్/మార్చి 25(వుదయం ప్రతినిధి)తెలంగాణ మాజి ముఖ్యమంత్రి కేసిఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు ఎం పి బండి సంజయ్ పై కేసు నమోదు చెయ్యాలని బి ఆర్ ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ రామకృష్ణాపూర్ పోలీసు స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. కెసిఆర్ పైన ఇష్టానుసారంగా మాట్లాడడం బండి సంజయ్ అవివేకానికి నిదర్శనం అని అన్నారు. చేతనైతే తెలంగాణకు నిధులు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంబగొని సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు జాడి శ్రీనివాస్,రామిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల విధ్వంసాన్ని అడ్డుకుంటాం

### భారతీయ జనతా పార్టీ నాయకులు రవి కుమార్ యాదవ్



శేర్లింగంపల్లి మార్చి25(వుదయం ప్రతినిధి): 400 సంవత్సరాల చరిత్ర కలిగిన కాళీమాత దేవాలయానికి హైడ్రా అధికారులు నోటీసులు జారీ చేయడం దారుణమైన విషయమని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నాన్నకు ప్రేమ కూడా లో సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన కాళీమాత దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేద మరియుబడుగు బలహీన వర్గాల ఇళ్ళ మీద హైడ్రాప్రియోగించడమే కాకుండా ఇప్పుడు హిందూ దేవాలయాలపై హైడ్రా సహాయంతో కూల్చివేతలకు ఉ పక్రమిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నో ఏళ్లగా భక్తిశ్రద్ధలతో ఎన్నో రాష్ట్రాల నుంచి వచ్చి స్థిరపడి పూజలు అందుకుంటున్న కాళీమాత దేవాలయానికి హైడ్రా నోటీసులు జారీ చేయటం ఎంతో బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. హిందూ మతానికి విఘాతం కలిగించే ఏ చర్యనైనా భారతీయ జనతా పార్టీ ప్రతిఘటిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 400 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ ఆలయ భూములను కొందరు ప్రైవేటు వ్యక్తులు అడ్డగోలుగా అపహరించటానికి హైడ్రా ముసుగులో కబ్జాదారులు ప్రయత్నాలు చేస్తున్నారని ఇకనైనా వారి ప్రయత్నాలు విరమించుకోవాలని లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి ప్రతిఘటన తప్పదని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంలో భారతీయ జనతా పార్టీ ఎప్పుడు ఆలయ కమిటీ వారికి అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దర్శన్ సింగ్, కైలాసింగ్, శివసింగ్, కర్ణయలాల్, భారతీయ జనతా పార్టీ నాయకులు రాధాకృష్ణ యాదవ్, ఎల్లేష్ ,తిరుపతి, వరలక్ష్మి ,కవిత, బాలాజీ, మహేందర్ ,సుమన్, సులాల్, అరుణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురం గ్రామపంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకున్న డిపిఓ.

### వారంలోగా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తానన్న సునంద.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 25 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం రఘునాథపురం గ్రామపంచాయతీ రికార్డులను డిపిఓ సునంద స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రఘునాథపురం గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన డిపిఓ ఉపాధి హామీ పనులు, గ్రామపంచాయతీ పనుల పూర్తిస్థాయి పరిశీలన కోసం రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల కోసం, అభివృద్ధి పనులు చేపట్టగా సుమారు 10 లక్షల రూపాయల బిల్లులు బకాయి ఉన్నాయని, ఈనెల 13వ, తేదీన జిల్లా కలెక్టర్ కు తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ ఫిర్యాదు చేసి, విచారణ చేసి న్యాయం చేయాలని లిఖితపూర్వకంగా కోరగా, కలెక్టర్ ఆదేశాల మేరకు విచారించి ఎందుకు వచ్చినట్లు డిపిఓ చెప్పారు. బి. వి. పి., రైతు వేదిక వరకు రోడ్డు చదును చేసి మొరం పోసినట్లు, మొక్కల పెంపకం కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని అందించిన బిల్లు, ఇతర అభివృద్ధి పనుల డబ్బులు బకాయి ఉన్నట్లు ఫిర్యాదులో గాడిపల్లి శ్రవణ్ పేర్కొన్నట్లు డిపిఓ చెప్పారు. వారంలోగా పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్ కు సమర్పించి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని సునంద తెలిపారు. ఈ విషయంపై తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ బుధవారం విచారణకు వస్తానని డిపిఓ తెలిపి మంగళవారం తాను అందుబాటులో లేని సమయంలో విచారణకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చలివేంద్రాన్ని డిపివో పరిశీలించి సంతృప్తి చెందారు. బాటసారిలకు, గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన చల్లని నీటిని అందించడం అభినందనీయమని కితాబిచ్చారు. ఈ సందర్భంగా డిపిఓ సునంద మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటి వరకు పలు గ్రామాల్లో 15 రైతుల బోర్లను అద్దెకు తీసుకొని ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మరికొన్ని గ్రామాల్లో కూడా అద్దె బోర్ల కోసం దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలో రైతు బోరును అద్దెకు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో 30 గ్రామాలలో గ్రామపంచాయతీలలో సెక్రటరీల పోస్టులు ఖాళీ ఉన్నట్లు డిపిఓ సునంద తెలిపారు. గ్రామంలో ప్రజల గ్రామ సమస్యల పరిష్కారం కోసం సెక్రటరీలు సొంత డబ్బులు ఖర్చు చేస్తున్న విషయం నిజమేనని, ఇట్టి విషయం ప్రభుత్వ దృష్టికి కూడా వెళ్లినట్లు, త్వరలోనే సమస్య పరిష్కారం కానున్నట్లు తెలిపారు. డిపిఓ సునంద వెంట డి ఎల్ పి ఓ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్, రఘునాథపురం గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్, కారోబార్ రాజు తదితరులు ఉన్నారు.

## చలి వేంద్రని ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, మార్చి 25,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి ఏర్పటు చేసిన చలి వేంద్రని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, రంగయ్య, ఎన్ ఎం సి కాంగ్రెస్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది ముందస్తు అరెస్ట్

జయశంకర్ భూపాలపల్లి మార్చి 25(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ గ్రామపంచాయతీ సిబ్బందిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మహాదేవపూర్ మండల అధ్యక్షుడు ఠాగూర్ కేసర్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు గ్రామ పంచాయతీల కార్మికులకు ప్రభుత్వం గత ఆరు నెలలుగా బకాయిలుగా ఉన్నటువంటి జీతాలు వెంటనే కార్మికుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ఒకటో తారీకు గ్రీన్ చాలెంజ్ ద్వారా జీతాలు ఇస్తానన్ని ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం అమలు కాకపోవడంతో కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసులు మహదేవపూర్ గ్రామపంచాయతీ సిబ్బందిని ముందస్తు అరెస్టు చేశారని ఆవేదన చేశారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ కరోబార్ రమేష్,ఉజేర్ ఖాన్,ఖుతుబ్, తోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారని పేర్కొన్నారు.

## న్యాయవాది హత్యకు నిరసనగా విధుల బహిష్కరణ



లక్షెట్టిపేట, మార్చి 25 (వుదయం ప్రతినిధి): హైదరాబాద్ లో న్యాయవాది ఇజ్రాయెల్ ఎర్రబాబు కొందరు వ్యక్తులు దారుణంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం స్థానిక న్యాయవాదులు బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడికొప్పుల కిరణ్ మాట్లాడుతూ న్యాయవాదిని హత్య చేయడం హేయమైన చర్య అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణకు వెంటనే ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయాన్ని రక్షించే న్యాయవాదులకే రక్షణ లేనప్పుడు సామాన్యులకు ఎలా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు గాండ్ల సత్యనారాయణ, రాజేశ్వర్ రావు, భూమ్ రెడ్డి, కోమిరెడ్డి సత్తన్న,కారుకూరి సురేందర్,గోవిందా రావు, గుండారపు పద్మ, ప్రదీప్, మల్లికార్జున్, రెడ్డిమల్ల ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## సాగుతున్న సహాయాలు

### – ప్రజలకు కూరగాయల పంపిణీ



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)డోర్నకల్ మున్సిపాలిటీలో పేద ప్రజలకు కూరగాయలు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తూ అందరి మన్నలను పొందుతున్నారు. మంగళవారం పదో వార్డు ప్రజలకు కాంగ్రెస్ నేత మల్లం అనిల్ ఐదు రకాల కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలకు సహాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. దశాబ్ద కాలంగా వృద్ధులకు,నిరుపేదలకు సహాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. మునుముందు మరింత ఉత్సాహంగా సహాయాలు కొనసాగిస్తానని తెలియజేశారు. ఆ ప్రాంత స్థానిక మహిళా సోదరులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## దిలావర్ పూర్ తాహశీల్దారుగా బాధ్యతలు స్వీకరణ

నిర్మల్, మార్చి25(వుదయం ప్రతినిధి): సాధారణ బదిలీల్లో భాగంగా దిలావర్ పూర్ తాహశీల్దారుగా ఉన్న బి. స్వాతి నిర్మల్ కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. కుంటాల మండలంలో పనిచేసిన అజాజ్ అహ్మద్ ఖాన్ దిలావర్ పూర్ మండల తాహశీల్దారుగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది తాహశీల్దారుకు ఘనంగా స్వాగతించారు.

## నవోదయ ఫలితాలలో సత్తా చాటిన రాఘవేంద్ర లిటిల్ హన్స్



జన్నారం, మార్చ్ 25(ప్రుదయం విలేకరి) నవోదయ ప్రవేశ పరీక్షలో రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాల విద్యార్థి సత్తా చాటారు.జన్నారం మండలం మొర్రిగూడ కు చెందిన విద్యార్థి ఆర్.శివ ప్రసాద్ నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించి శభాష్ అనిపించుకున్నారు.నవోదయ సీటు సాధించిన విద్యార్థి శివప్రసాద్ ను పాఠశాల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థి



జయశంకర్ భూపాలపల్లి మార్చి 25(ప్రుదయం ప్రతినిధి )నవోదయ పాఠశాలకు గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు 2025- 2026 విద్యా సంవత్సరంలో 6వ తరగతికి ప్రవేశానికి సంబంధించి నవోదయ పాఠశాల ఫలితాలు ప్రకటించగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థి కొక్కు సనీత్ కుమార్(రోల్ నెంబర్ 3592196) అనే విద్యార్థి ఎంపికైనట్లు తెలిపారు తమ పాఠశాల నుండి నవోదయ కు విద్యార్థి ఎంపిక ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని విద్యార్థితోపాటు విద్యార్థి తల్లిదండ్రులను పాఠశాల యజమాన్యం అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, తో పాటు పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఉన్నారు.

## కీ.శే. ఆర్.వెంకట్రామి రెడ్డి ఎడకే వర్థంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



గద్వాల మార్చి 25 (ప్రుదయం ప్రతినిధి) కీర్తిశేషులు ఆర్ వెంకట్రాంరెడ్డి (మునుగమాన్ దిన్నె)మాజీ మార్కెట్ కమిషన్ ప్రెసిడెంట్ ఏడవ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం గద్వాలలో రాఘవేంద్ర కాలనీలోని బ్లైండ్ స్కూల్ నందు అన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. వారి కోడలు కుమారుడు ఆర్ శైలజ మహేశ్వర్ రెడ్డి ప్రస్తుత మార్కెట్ కమిషన్ ప్రెసిడెంట్ ఏర్పాటు చేసినారు. ఇట్టి కార్యక్రమమును ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ రంగన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆర్ వెంకట్రామి రెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ సంవత్సరం మా పాఠశాల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకం. వారికి మా బ్లైండ్ పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ రత్న సింహారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న, ఉపాధ్యాయ బృందం మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు

## శక్తి పీఠం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





నారాయణపేట టౌన్ మార్చ్ 25 (ప్రుదయం ప్రతినిధి) నారాయణపేట శక్తి పీఠం శ్రీ సంత్ మత మూల మహా సంస్థానం శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా.స్వామి శాంతానంద పురోహిత్ ఆధ్వర్యంలో మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ శ్రీ స్వామి శాంతానందు పురోహిత్ మాట్లాడుతూ వేసవికాలం ఎండ తీవ్రత నానాటికీ పెరుగుతుండటం చేత బాటసారులు దాహార్తిని తీర్చడానికి సామాజిక బాధ్యత వహిస్తూ శ్రీ సంత్ మత మూల మహా సంస్థానం శక్తి పీఠం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చలివేంద్రం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఇట్టి శక్తి పీఠం చలివేంద్రం సేవలను బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు రుద్ర సముద్రం రాములు, నడిమింటి మురళీధర్, యాదగిరి నారాయణ రెడ్డి, దేశాయి మదన్ మోహన్ రెడ్డి, ఉట్కూర్ విశ్వావసు పురోహిత్ అగ్నిహోత్రి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు.



నర్సంపేట మార్చి25(ప్రుదయం ప్రతినిధి): నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలను నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ చేసి నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అవి యుక్త్ రెడ్డి తండ్రికి కి తగ్గ తనయుడని కార్యకర్తలంటే ప్రాణంగా యువతకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పేరుని నిలబెట్టే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇలాంటి నాయకుడు వంద కాలాలపాటు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారి జన్మదిన కార్యకర్తలు అందరికీ ఎంతో శుభదినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కె షఫీక్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ అల్లి అనిల్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండీ సలీం, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి గద్ద అఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మాదారపు చరణ్, చిట్టీ ప్రశాంత్, మచ్చకంటి మనోజ్ కుమార్, దేవా, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి మాల మహా పడి పూజ కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**



ఊర్కొండ మార్చి25(ప్రుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఈరోజు ఊరుకొండపేట లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మలాధారణ భక్తుల మహా పడి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి పెద్దూరి రామాంజనేయులు గౌడ్ స్వగృహంలో నిర్వహించినమహా వడి పూజ మహోత్సవంఓఓగురుస్వామి దేవాలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం ఆంజనేయ.. శరణం శరణం ఆంజనేయ. స్వామి శరణం ఆంజనేయ అంటూ ఆంజనేయ స్వామి నామస్మరణతో మార్మోగింది.ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున ఆంజనేయ స్వాములు, భక్తులు పాల్గొని ఆంజనేయ నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మా రెడ్డి బీజేపీ నాయకులు రేపని శ్రీను అంజి రెడ్డి బాలస్వామి ఆంజనేయ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశి సందర్భంగా రాజపేటలో నగర సంకీర్తన .

**మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం.**



యాదాద్రి భువనగిరి/రాజాపేట, ఫిబ్రవరి 24 ప్రుదయం ప్రతినిధి: రాజపేట మండల కేంద్రంలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. మర్కుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. శివాలయము, భక్త మార్కండేయ స్వామి వారి ఆలయము, సంగమేశ్వరాలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్, అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం లను దర్శించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు గోత్రనామార్చనలు నిర్వహించారు. భావానందాష్టకాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, పెద్ది సంతోష్ కుమార్, నాళ్ల శేఖర్, ఉప్పల రమేష్, కూనూరు బిక్షపతి తదితరులు ఉన్నారు.

## పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలి...

**టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్...**



జగిత్యాల మార్చి 25 (ప్రుదయం ప్రతినిధి) సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రీ భాయి పూలే లకు భారత రత్న ప్రకటించాలని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు మంగళవారం ఆయన బీసీ జేఏసీ భవన్ లో విలేకరులతో మాట్లాడారు మహాత్మా బిరుదు దేశంలో అన్నింటికన్నా చాలా గొప్పదన్నారు దీనికి దేశ వ్యాప్తంగా ప్రజలు పూలే గాంధీజికి మాత్రమే ఇచ్చారన్నారు పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని అలాగే తెలంగాణ అసెంబ్లీలో సైతం ఏకగ్రీవంగా పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేయాలని కోరారు ఈ మేరకు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు ఈసమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్ జిల్లా అధ్యక్షులు కొండ లక్ష్మణ్ కార్యదర్శి ములస్తం శివప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాశ్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి మారిశెట్టి ఆశోక్ మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు పుప్పాల నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధిహామీ కూలీలతో కలిసి పని చేసిన కలెక్టర్

జనగామ, మార్చి25(ప్రుదయం ప్రతినిధి): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలతో కలిసి జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఉపాధి హామీ పనులు చేసారు. మంగళవారం జిల్లాలోని రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధి హామీ పథకం కింద ఆర్సీబీ రోడ్డు పనుల్లో భాగంగా కూలీలతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ కూలీ పనులు చేశారు. అలాగే కూలీలతో మమేకమై సరదాగా సంభాషిస్తూ వారిలో మరింత ఉత్తేజాన్ని కలిగించారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన పొట్ట జగన్మోహన్ రావు.



కోదాడ టౌన్ మార్చి 25(ప్రుదయం) రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన విశ్రాంత ఉపాధ్యాయుడు, పౌరాణిక రంగస్థలం నటుడు, విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్ట జగన్మోహన్ రావు ను శ్రీమన్నారాయణ కాలనీ రచ్చబండ సభ్యులు మంగళవారం అభినందించారు. కోదాడలో జరిగిన రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాహిత్య సంస్కృతిక పోటీలలో పద్యాల పోటీల విభాగంలో జగన్మోహన్ రావు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల శ్రీమన్నారాయణ కాలనీ రచ్చబండ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలుపి వారిని ఘనంగా సన్మానించారు. మునుముందు జరిగే క్రీడా పోటీల్లో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వీరయ్య, మట్టపల్లి రావు, కస్తూరి రాములు, కేతిరెడ్డి రామిరెడ్డి, బెల్లంకొండ గోవర్ధన్, రామినేని సత్యనారాయణ, చామర్తి బ్రహ్మం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, డోర్నిస్,నక్క చంద్రం, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో మహిళలు ముందుకు రావాలి నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





నారాయణపేట టౌన్ మార్చ్ 25 (ప్రుదయం ప్రతినిధి) వ్యాపార రంగంలో మహిళలు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం, దేశంలోనే మహిళా సమాఖ్య ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ఇదే కావడంతో నారాయణ పేట జిల్లాకు ఎంతో పేరు, ప్రఖ్యాతలు వచ్చాయని, నిజంగా ఇది జిల్లా మహిళలు సాధించిన గొప్ప విజయమని కలెక్టర్ తెలిపారు. నారాయణ పేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో మంగళవారం జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగ%శీ%లో రాణిస్తారని, పొదుపు అంటేనే మహిళలు మహిళలు అంటేనే పొదుపు అనే నానుడి ఉందన్నారు. అయితే మహిళలు వ్యాపార వేత్తలు గా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు,రైస్ మిల్లులు, సోలార్ పవర్ ప్లాంట్స్ ఇస్తోందని తెలిపారు. మహిళలు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్ ఏర్పాటుతో నారాయణ పేట జిల్లాకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందని, అదే విధంగా ఇంకా ఏదైనా వినూత్నంగా ఆలోచించి వ్యాపార పరంగా జిల్లా మహిళా సమాఖ్య మరో ముందడుగు వేయాలని ఆమె కోరారు. జిల్లా సమాఖ్య సభ్యులు అందరూ చర్చించి ఇంకా వేరే ఏదైనా వ్యాపారం చేయాలని అనుకుంటే డిఆర్ డీఏ కు తెలపాలన్నారు. మహిళా సమాఖ్యల సభ్యులకు తాము అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందేలా చూస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా ఇచ్చారు. మక్తల్ లోనూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేయాలని ఉందని, మక్తల్ ఎంపీడీఓ కార్యాలయం పక్కన ప్రభుత్వ స్థలం ఉందని, ఆ స్థలం సమాఖ్య కు ఇప్పిస్తే అక్కడ తాము పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేసుకుంటామని మక్తల్ మండల మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో రెండో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే మంచిదే అని, కానీ హైవే పక్కన స్థలంలో ఏర్పాటు చేస్తే బావుంటుందని చెప్పారు. మక్తల్ లో ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం విషయమై తాను మక్తల్ తహాసిల్దార్, ఎంపీడీఓ లతో మాట్లాడి వివరాలు తెప్పించు కుంటానని ఆమె తెలిపారు. మహిళలు సూపర్ మార్కెట్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, ప్రైవేట్ స్కూల్ ఏర్పాటు, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఆన్ లైన్ మార్కెటింగ్ చేయడం లాంటి వ్యాపారాలను ఎంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో జిల్లాకు చెందిన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు ఓ వెబ్ సైట్ ఉందని, ప్రస్తుతం ఆదే వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ విక్రయాలు చేయవచ్చని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఏదో ఒకటి ఆలోచించ కుండా వారం రోజులు సమయం తీసుకుని ఏ వ్యాపరమైతే బావుంటుంది అని బాగా ఆలోచించిన తర్వాతే మరోసారి నిర్వహించే జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో అభిప్రాయం చెప్పాలని ఆమె సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ ను జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్ర కళ శాలువా,్ఞపికతో సన్మానించారు. అలాగే జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులతో పాటు అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులను జిల్లా కలెక్టర్ జ్ఞాపిక, శాలువాతో సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, అడిషనల్ డి ఆర్ డి ఓ అంజయ్య, జిల్లా సమాఖ్య కార్యదర్శి, కోశాధికారి, అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.


## నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనకే ముందుకు వెళుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి మార్చ్ 25 (ప్రు దయం ప్రతినిధి) సమాజం మనకు ఏమి ఇచ్చింది అని కాకుండా సమాజానికి మనం ఏం ఇవ్వగలమనె ఆలోచనతో పనిచేస్తూ ఐక్యత ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పననే ధ్యేయంగా ముందుకు వెళుతున్నానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి కల్వకుర్తి ప్రాంతంలోని 2500 నిరుద్యోగ యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. 68 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళా కార్యక్రమానికి హాజరయ్యారు. 230 మందికి తక్షణమే నియామకం చేసుకుంటూ పత్రాలు జారీ చేశారు. మరో రెండు వందల మందికి ఉపాధి కల్పించే ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సందర్భంగా యువతీ యువకులను ఉద్దేశించి రాఘవేందర్ రెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు తన వంతు సహకారం అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గం లోని దాదాపు పదివేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళిక రచించి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. నిరంతరంగా యువతకు ఉపాధి కల్పించాలని ఆలోచనతోనే పనిచేస్తున్నానన్నారు. కల్వకుర్తి ప్రాంత యువత కోసం ప్రతి సంవత్సరం జాబ్ మేళా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు చెప్పారు. ఫౌండేషన్ గౌర అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సుభాషిని లు జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు ఇతర సంఖ్యలో యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విధులకు హాజరు కాకుండా సంతకాలా?

నారాయణఖేడ్, మార్చి25(ప్రుదయం ప్రతినిధి): వైద్యులు విధులకు హాజరు కాకుండా సంతకాలు చేయడంపై కలెక్టర్ వల్లూరు క్రాంతి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వేయించి డాక్టర్లు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

# బిజినెస్






## సెన్సెక్స్ 1078 పాయింట్ల వృద్ధి

దేశీయ స్టాక్ మార్కెట్లు కొనుగోళ్ల మద్దతుతో ఆరో రోజూ పరుగులు పెట్టాయి. సోమవారం సెషన్‌లో బ్యాంకింగ్ షేర్ల మద్దతుతో మార్కెట్లు భారీ లాభాలను ఆర్జించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1078.87 పాయింట్లు లేదా 1.40 శాతం పెరిగి 77,984.38కి చేరింది. ఇంట్రాడేలో 1200 పాయింట్ల మేర లాభపడి 78,107 గరిష్ట స్థాయిని తాకింది. చాలా రోజుల తర్వాత 78 వేల పాయింట్ల మార్క్‌ను తాకడం విశేషం. ఎన్ఎస్ఇ నిఫ్టీ 307.95 పాయింట్లు లేదా 1.32 శాతం రాణించి 23,658.35 వద్ద ముగిసింది. ఎఫ్ఐఐల కొనుగోళ్లు, చాలా నెలలుగా పతనమైన షేర్లు తక్కువ ధర వద్ద ఆకర్షణీయంగా ఉండటంతో కొనుగోళ్లకు మద్దతు లభించింది. సెన్సెక్స్ 30లో 24 సూచీలు లాభాల్లో ముగిశాయి. బిఎస్ఇలోని లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్ల మేర పెరిగి రూ.418 లక్షల కోట్లకు చేరింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం ఒక శాతం మేర పెరిగాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్‌టిపిసి, కోటక్ మహీంద్రా, ఎస్‌బిఐ, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు అధిక నష్టాలను చవి చూశాయి.

## బంగారం, వెండి: రానున్న కాలంలో ఏది మంచి పెట్టుబడి..

బంగారంతో సమానంగా వెండి ధర కూడా భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా ఇన్వెస్టర్లకు వెండి భారీ లాభాలను అందించింది. వెండి ధర ఈ ఏడాది ప్రారంభం నుంచి భారీగా పెరిగింది. ముఖ్యంగా వెండిలో పెట్టుబడి పెట్టిన వారికి భారీగా రిటర్న్స్ లభించాయి. ప్రధానంగా వెండి ధర రిటైల్ మార్కెట్లో ఒక కేజీ లక్ష రూపాయలు దాటింది. ఈ నేపథ్యంలో అసలు బంగారం, వెండి ఎందులో పెట్టుబడి పెట్టాలి. బంగారం, వెండి రెండూ దీర్ఘకాలిక పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో భాగం కావచ్చు. అయితే, 5, 10, 15 సంవత్సరాల వ్యవధిలో ఏది మంచి రాబడిని ఇస్తుందనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. గత డేటా, మార్కెట్ ట్రెండ్‌లు, గోల్డ్-సిల్వర్ రేషియో, రిస్క్ స్థాయిలను పరిశీలిస్తే ఈ నిర్ణయం స్పష్టమవుతుంది. మార్చి 24, 2025 నాటికి, బంగారం ధర ఔన్స్‌కు 3,030 (భారత్‌లో 10 గ్రాములకు రూ.88,500), వెండి ఔన్స్‌కు 33 (భారత్‌లో కిలోకు రూ.1 లక్ష). గత ఏడాది బంగారం 40% పెరిగితే, వెండి 34% పెరిగింది. రెండూ ఆకట్టుకునే రాబడిని ఇచ్చాయి, కానీ వెండి కొంత వెనుకబడింది. 5 సంవత్సరాలు (2020-2025): 2020 నుంచి 2025 వరకు



బంగారం ధర 10 గ్రాములకు రూ.48,000 నుంచి రూ.88,500కి పెరిగింది, అంటే సుమారు 84% రాబడి (సంవత్సరానికి 13% సీఏజీఆర్). వెండి ధర కిలోకు రూ.50,000 నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 100% రాబడి (సంవత్సరానికి 15% సీఏజీఆర్). ఈ వ్యవధిలో వెండి బంగారం కంటే మెరుగైన రాబడిని ఇచ్చింది. 10 సంవత్సరాలు (2015-2025): 2015లో బంగారం ధర రూ.26,400 (10 గ్రాములు), 2025లో రూ.88,500, అంటే 235% రాబడి (సంవత్సరానికి 12% సీఏజీఆర్). వెండి రూ.35,000 (కిలో) నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 185% రాబడి (సంవత్సరానికి 11% సీఏజీఆర్). ఈ వ్యవధిలో బంగారం వెండి కంటే మెరుగ్గా రాబడి ఇచ్చింది. 15 సంవత్సరాలు (2010-2025): 2010లో బంగారం ధర రూ.18,500 (10 గ్రాములు), 2025లో రూ.88,500, అంటే 378% రాబడి (సంవత్సరానికి 11% సీఏజీఆర్). వెండి రూ.27,000 (కిలో) నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 270% రాబడి (సంవత్సరానికి 9% సీఏజీఆర్). ఈ వ్యవధిలో కూడా బంగారం వెండి కంటే మెరుగైన రాబడిని ఇచ్చింది.

## ఆన్‌లైన్ షాపింగ్ చేసేవారికి గుడ్‌న్యూస్..

ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా నుండి కొనుగోలు చేసేవారికి ఉపశమనం లభించనుంది. ఎందుకంటే అమెజాన్ 1 కోటి 20 లక్షలకు పైగా ఉత్పత్తులపై రిఫెరల్ ఫీజులను తొలగించబోతోంది. దీని తరువాత ఈ ఉత్పత్తుల ధరను అమెజాన్‌లో తగ్గించవచ్చు. అయితే రూ. 300 కంటే తక్కువ ధర ఉన్న ఉత్పత్తుల నుండి మాత్రమే రిఫెరల్ రుసుము తీసివేయనున్నట్లు తెలుస్తోంది. అమెజాన్ ఈ కొత్త మార్పును ఏప్రిల్ 7 నుండి అమలు చేయబోతోంది. అమెజాన్ ఇప్పటివరకు చేసిన అతిపెద్ద రుసుము తగ్గింపు ఇదేనని, ఇది అమెజాన్ ప్లాట్‌ఫామ్‌లో వస్తువులను విక్రయించే చిన్న వ్యాపారులకు సహాయపడుతుందని కంపెనీ చెబుతోంది. ఈ రుసుము




మినహాయింపు బట్టలు, బూట్లు, ఆభరణాలు, కిరాణా, గృహాలంకరణ, బొమ్మలు, వంటగది ఉత్పత్తులతో సహా 135 కంటే ఎక్కువ ఉత్పత్తి వర్గాలపై వర్తిస్తుంది. ప్రస్తుతానికి అమెజాన్ విక్రేతలు ఈ వస్తువుల ప్రతి అమ్మకంపై కంపెనీకి కమీషన్ చెల్లించాల్సి ఉంటుంది. ఇది 2% నుండి 16% వరకు ఉంటుంది. దీనితో పాటు ఈజీ షిప్, సెల్లర్ ఫ్లెక్స్ వంటి మార్గాలను ఉపయోగించే విక్రేతలకు అమెజాన్ ఇండియా జాతీయ షిప్పింగ్ రేట్లను కూడా తగ్గించింది. ఇప్పుడు ఈ రేటు రూ.77 నుండి రూ.65కి తగ్గుతుంది. 1 కిలో కంటే తక్కువ బరువున్న వస్తువులపై నిర్వహణ రుసుము కూడా రూ.17 తగ్గుతుంది. ఒక విక్రేత ఒకేసారి బహుళ ఉత్పత్తులను రవాణా చేస్తే, రెండవ యూనిట్ అమ్మకపు రుసుము 90% వరకు ఆదా అవుతుంది. అమెజాన్ ఇండియాపై నియంత్రణా పరిశీలన తీవ్రతరం అవుతున్న సమయంలో ఈ రుసుము తగ్గింపు వచ్చింది.

ఆగస్టు 2024లో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ తమ ప్లాట్‌ఫామ్‌లలో ఎంపిక చేసిన విక్రేతలకు అనుకూలంగా వ్యవహరించడం ద్వారా పోటీ చట్టాలను ఉల్లంఘించాయని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా కనుగొంది. 2020లో ప్రారంభమైన దర్యాప్తులో రెండు కంపెనీలు తమ మార్కెట్ స్థలాలను కొంతమంది పెద్ద అమ్మకందారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా, అదే సమయంలో చిన్న అమ్మకందారులకు హాని కలిగించే విధంగా రూపొందించాయని కూడా తేలింది. ప్రస్తుతం అమెజాన్ ఇండియాలో దేశవ్యాప్తంగా వస్తువులను విక్రయించే 16 లక్షలకు పైగా విక్రేతలు ఉన్నారు.




## బీమాపై 5 శాతం జీఎస్‌టి..!

ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై భారంగా ఉన్న 18 శాతం జిఎస్‌టిని తగ్గించే అవకాశం ఉందని తెలుస్తోంది. బీమాపై అధిక పన్ను రేటు ఈ రంగానికి ప్రతికూలంగా ఉండటంతో పాటుగా పాలసీదారులపై తీవ్ర భారం పడుతోంది. దీన్ని తగ్గించాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. దీనిపై ఎట్టకేలకు అడుగు ముందుకు పడుతోన్నట్లు సమాచారం. త్వరలో జరగబోయే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో బీమాపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలను జిఎస్‌టి నుంచి పూర్తిగా మినహాయించడానికి తాము అనుకూలంగా లేమని.. అయితే పన్ను రేట్లు తగ్గించాలని భావిస్తున్నామని జిఎస్‌టి కౌన్సిల్ మంత్రుల బృందంలోని ఓ సభ్యుడు పేర్కొన్నారు. మెజారిటీ సభ్యులు దీనికి అనుకూలంగా ఉన్నారన్నారు. మరోవైపు బీమా సంస్థలు సైతం జిఎస్‌టి పూర్తి రద్దును వ్యతిరేకిస్తున్నాయని.. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పొందడానికి అవకాశం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తోన్నాయి. ఏప్రిల్ నెలాఖరులో గానీ, మే నెలలో గానీ జరగనున్న తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ భేటీలో బీమాపై పన్ను రేట్ల తగ్గింపునపై స్పష్టత రానుందని సమాచారం.


## మీకు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు అకౌంట్లు ఉన్నాయా?




ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ లావాదేవీలనే ఎక్కువగా జరుపుతున్నారు. అయితే చాలా మందికి ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు అకౌంట్లు ఉండటం సర్వసాధారణం అయిపోయింది. కొందరికి ఒకటికంటే ఎక్కువ బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. కానీ కొన్ని సందర్భాల్లో మిమ్మల్ని చిక్కుల్లో చిక్కునేలా చేస్తాయి. ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు కలిగి ఉంటే అధిక జరిమానాలు విధించనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. రిజర్వ్ బ్యాంక్ బ్యాంకు ఖాతాలకు సంబంధించి కొత్త నియమాలను జారీ చేసినందున బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఈ కొత్త మార్పు జరిగింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాలానుగుణంగా డబ్బు లావాదేవీలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించి కొత్త నియమాలను అమలు చేస్తోంది. అందుకే ఇప్పుడు కొత్త బ్యాంకింగ్ నియమాలను ప్రవేశపెట్టింది. బ్యాంకు ఖాతాల ద్వారా నకిలీ డబ్బు లావాదేవీలు, మోసాలు జరుగుతున్న నేపథ్యంలో ఆర్‌బిఐ ఈ కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉండి, ఆ ఖాతాలో ఏవైనా మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు తేలితే, అధిక జరిమానా విధించనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. బహుళ నకిలీ లావాదేవీలు జరిగితే, రూ. 10,000 వరకు జరిమానా విధించబడుతుందని, ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను నిర్వహిస్తూ అక్రమ లావాదేవీలు జరిగినట్లయితే చర్యలు తప్పవని ఆర్బీఐ హెచ్చరించింది. జరిమానా విధించబడిన వ్యక్తి జరిమానా చెల్లించడంలో విఫలమైతే బ్యాంకులు చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కూడా ఆర్‌బిఐ అనుమతి ఇచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తికి ఎక్కువ బ్యాంకుల్లో రెండు లేదా ఎక్కువ ఖాతాల్లో ఏదైనా అనుమానంగా లావాదేవీలు జరిగితే జరిమానా చెల్లించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలని ఖాతాను సరిగ్గా నిర్వహించడం తప్పనిసరి.

## ఎంఎస్ఎంఇల టర్నోవర్ పరిమితి రెట్టింపు

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ)ల పెట్టుబడులు, టర్నోవర్‌ల పరిమితుల్లో మార్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో నూతన విధానం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ కొత్త విధానంతో సూక్ష్మ సంస్థల పెట్టుబడుల పరిమితిని రూ.1 కోటి నుంచి రూ.2.5 కోట్లకు పెరిగింది. వీటి టర్నోవర్‌ను కూడా రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు చేర్చింది. చిన్న సంస్థల పెట్టుబడులను రూ.10 కోట్ల నుంచి రూ.25 కోట్లకు పెంచింది. వీటి టర్నోవర్‌ను రూ.50 కోట్ల నుంచి రెట్టింపు చేసి రూ.100 కోట్లకు



చేర్చింది. రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు పెట్టుబడులను కలిగిన వాటిని మధ్యతరహా పరిశ్రమలుగా గుర్తింపు. వీటి టర్నోవర్‌ను రెట్టింపు చేసి రూ.500 కోట్లకు పెంచింది. ఇటీవలి కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ నిర్మలా సీతారామన్ ఎంఎస్ఎంఇల పెట్టుబడులు, టర్నోవర్‌ల పరిమితుల్లో మార్పులు తెస్తున్నామని చెప్పారు. పెట్టుబడుల పరిమితిని 2.5 రెట్లు, టర్నోవర్ రెట్టింపు చేయనున్నట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే కేంద్రం ఎంఎస్ఎంఇలకు సంబంధించి నూతన విధానానికి ఆమోదం తెలిపింది.

# డిప్యూటీ సిఎంపై అనుచిత వ్యాఖ్యలు.. కమెడియన్‌పై కేసు



ముంబై: ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా చిక్కుల్లో పడ్డాడు. మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో అతనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. శివసేన నేతల ఫిర్యాదుతో అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. కునాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. తను కామెడీకి వ్యతిరేకం కాదని.. అలాగని కామెడీ పేరుతో అగౌరవ పరచడం సరికాదని తెలిపారు. డిప్యూటీ సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి గురించి ఇలా మాట్లాడాల్సింది కాదని మండిపడ్డారు. ఖార్ ప్రాంతంలో ఉన్న హొటల్ హాబిటాట్‌లోని కామెడీ క్లబ్‌లో కునాల్.. ఏక్‌నాథ్ షిండే దోషిగా అర్థం వచ్చేలా కునాల్ కామెంట్ చేశాడు. దిల్ తో పాగల్ హై అనే పాటని పేరడీ చేసి అవమానకరంగా పాడాడు. దీంతో ఆగ్రహించిన శివసేన కార్యకర్తలు షో జరిగిన హొటల్‌పై దాడి చేసి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. కునాల్ క్షమాపణలు చెప్పాలని వాళ్లు డిమాండ్ చేశారు. మరోవైపు డిప్యూటీ సిఎం అజిత్ పవార్ కూడా దీనిపై అసహనం వ్యక్తం చేశారు. రాజ్యాంగ నియమాలకు వ్యతిరేకంగా ఎవరకూ ప్రవర్తించకూడదని.. రాజ్యాంగం కల్పించిన హక్కులకు కట్టుబడి ఉండాలని అన్నారు. అంతేకాక.. చట్టం పరిధి దాటి ఎవరకూ వ్యవహరించకూడదని తెలిపారు.

# అదానీ ఎనర్జీ ప్రాజెక్టును సాధించలేని ప్రభుత్వం

భారతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ అదానీతో మన్నార్‌లో పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టుపై ముందుకు సాగడంలో విఫలమైనందుకు శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకె ప్రభుత్వాన్ని మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె విమర్శించారు. శనివారం టివిలో ప్రసారం చేసిన చర్చ సమయంలో విక్రమసింఘె ఆ విమర్శ చేశారు. చర్చ పూర్తి పాఠాన్ని సోమవారం విడుదల చేశారు. ద్వీప దేశం శ్రీలంకకు గరిష్ఠ స్థాయిలో ఫలితాల సాధనకు భారత్‌తో ఆర్థిక సహకారాన్ని శ్రీలంక పెంపొందించుకోవలసిన అగత్యం ఉందని కూడా ఆయన ఉద్ఘాటించారు. 2022లో తన రెండు సంవత్సరాల పదవీ కాలంలో తాను పునరుపయోగ విద్యుత్, వ్యవసాయం రంగాలు, వాణిజ్య



సంబంధాల్లో దక్షిణ భారత్‌పై దృష్టి కేంద్రీకరించి ఆర్థిక వ్యవస్థ వృద్ధి ఆవశ్యకత గురించి నొక్కిచెప్పానని విక్రమసింఘె తెలియజేశారు. 'భారత్‌తో ఆర్థిక సహకారం కోసం నేను పలు అవకాశాలను అన్వేషించాను. ప్రస్తుత ప్రభుత్వం మన్నార్‌లో అదానీ పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టుపై ముందుకు సాగడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైంది' అని ఆయన చెప్పారు. అదానీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు గురించి తిరిగి సంప్రదింపులు జరిపేందుకు ఎన్‌పిపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో హేతుబద్ధత లేదని విక్రమసింఘె అన్నారు.

# న్యూజిలాండ్‌లో భారీ భూకంపం

న్యూజిలాండ్ : న్యూజిలాండ్‌లో భారీ భూకంపం సంభవించింది. సౌత్ ఐలాండ్ పశ్చిమ తీరంలో ఈ ఉదయం భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రిక్టర్ స్కేల్ పై 6.5గా నమోదైంది. రివర్టన్ తీరంలో మంగళవారం ఉదయం శక్తివంతమైన భూకంపం సంభవించింది. ప్రజలంతా భయాందోళన చెంది బయటకు పరుగులుతీశారు. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం %౫%. ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.5 నుంచి 6.8 మధ్య ఉన్నట్లుగా పేర్కొంది. భూకంప కేంద్రం భూమికి పశ్చిమ నైరుతి దిశలో 159 కిలోమీటర్ల దూరంలో ఏర్పడినట్లుగా తెలిపింది. ఆస్తి, ప్రాణ నష్టాల గురించి తెలియాల్సి ఉంది. భూప్రకంపనలతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. భూకంపం సున్నితమైన జోన్‌లో సంభవించడంతో తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతానికి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్ట వివరాలు వెల్లడించలేదు.

# రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వంపై నిర్ణయానికి కేంద్రానికి 4 వారాల గడువు



కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వం పై నిర్ణయం తీసుకోడానికి అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ కేంద్ర హెూం మంత్రిత్వశాఖకు నాలుగు వారాలు అంటే ఏప్రిల్ 21 వరకూ గడువు ఇచ్చింది. రాహుల్ గాంధీ ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు. 2004 నుంచి రాహుల్ గాంధీ ఎంపీగా ఉన్నారు. ఆయన పౌరసత్వం పై చాలా ఏళ్లుగా ప్రశ్న తలెత్తుతూనే ఉంది. ప్రస్తుతకేసు కర్ణాటకకు చెందిన శిశిర్ అనే ప్రైవేటు వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా ఉంది. ఈ విషయంలో సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన కోరారు.రాహుల్ గాంధీ పౌరసత్వ స్థితిపై తనకు కొత్త సమాచారం ఉందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. రాహుల్ గాంధీ పేరు తమ పౌరసత్వ రికార్డులలో ఉందని బ్రిటీష్ ప్రభుత్వం నుంచి తమకు ప్రత్యక్ష సమాచారం ఉందని, తన వాదనకు మద్దతుగా తనవద్ద రహస్య ఈ– మెయిల్స్ కూడా ఉన్నాయని శశిర్ కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం ఉన్న భారతీయ చట్టాల ప్రకారం ద్వంద్వ పౌరసత్వానికి అవకాశం లేదని, ఏ పౌరు డైనా మరో దేశం పౌరసత్వం తీసుకుంటే, మనదేశం పౌరసత్వం కోల్పోతారని, అందుకు సంబంధించిన అన్నిడాక్యుమెంట్లు తాను కోర్టుకు సమర్పించినట్లు పిటిషనర్ తెలిపారు. ఈ కేసు గత ఏడాది నవంబర్ లో జస్టిస్ రాజన్ రాయ్, జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లా తో కూడిన ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చినప్పుడు హెూం మంత్రిత్వశాఖ తరుపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఎస్ బి పాండే హాజరయ్యారు. ఈ పిటిషన్ పై తీసుకున్న చర్యలపై వివరణ దాఖలు చేయాలని కోర్టు కోరింది. ఇప్పటివరకూ వివరణ దాఖలు కాలేదు. హెూం మంత్రిత్వశాఖ స్పందనకు మూడు వారాల గడువు ఇచ్చారు. గత నెల ఢిల్లీహైకోర్టులో ఇదే విధమైన కేసువిచారణకు వచ్చింది. 2019లో బీజేపీ మాజీ ఎంపీ సుబ్రమణ్యస్వామి ఈ కేసుదాఖలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తగిన ఆదేశాలు జారీ చేయాలని కోర్టు ఆదేశించింది. రాహుల్ గాంధీ భారతీయుడు కాదని వచ్చిన ఏచర్చనైనా కాంగ్రెస్ తోసిపుచ్చుతూ వచ్చింది. రాహుల్ గాంధీ భారతీయుడే, ఇక్కడే పుట్టి పెరిగాడు అని ఆయన సోదరి ప్రియాంకగాంధీ వద్రా ప్రకటించారు. కాగా, రాహుల్ గాంధీ తన పేరు ప్రతిష్టతను దెబ్బతీసేందుకు ఈ ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.


# ఆందోళనతో దద్దరిల్లిన పార్లమెంటు

అధికార ప్రతిపక్షాల ఆందోళనలతో పార్లమెంటు ఉభయసభలు దద్దరిల్లాయి. సభ్యుల ఆందోళనలతో సభా కార్యక్రమాలు సాగలేదు.. మతపరమైన రిజర్వేషన్లకు వీలుగా రాజ్యాంగాన్ని మార్చాలని కర్ణాటక డిప్యూటీ సీఎం డికె శివకుమార్ వ్యాఖ్యానించారంటూ అధికార బీజేపీ సభ్యులు తీవ్రంగా ఆందోళనకు దిగారు.కాగా, లేని నకిలీ అంశాన్ని ప్రస్తావిస్తూ, అధికార పార్టీ పార్లమెంటును స్తంభింప జేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగింది. ఫలితంగా సమావేశాలకు అంతరాయం కలిగింది. తాను అలాంటి వ్యాఖ్యలు చేయలేదని బెంగళూరులో డిప్యూటీ సీఎం డికె శివకుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి కార్యక్రమం చేపట్టకుండానే లోక్ సభ ఉదయం సమావేశం ముగిసింది కాగా, లోక్ సభ ఆమోదించిన సవరణబిల్లు ఆమోదించిన తర్వాత రాజ్యసభ వాయిదా పడింది.పార్లమెంటు లో కీలక అంశాలు ముఖ్యంగా జడ్జి ఇంట్లో భారీగా నోట్ల కట్టలు దొరికిన అంశాన్ని లేవనెత్తకుండా చూసేందుకే అధికార పక్షం రభస చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శించాయి. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా లోక్ సభ జరగకుండా ముందే నిర్ణయించినట్లు కన్పిస్తోందనికాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వద్రా ఆరోపించారు. అధికార పార్టీయే పార్లమెంటును స్తంభింపజేయడం, రాజ్యసభ సమావేశాలను అడ్డుకోవడం దుష్టసంప్రదాయమని తృణమూల్ కాంగ్రెస్ సభాపక్షం



నాయకుడు డెరిక్ ఓ బ్రియాన్ ఆరోపించారు. ముస్లింల రిజర్వేషన్ల కోసం రాజ్యాంగాన్ని మార్చాలని రాజ్యాంగపరమైన పదవిలో ఉన్న వ్యక్తి మాట్లాడడం పట్ల ఎన్డీఏ ఎంపీలు ఆందోళన చేస్తున్నారని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజుజు పేర్కొన్నారు.కర్ణాటకలో కాంట్రాక్టులలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కేటాయించడాన్ని ఆయన తప్పు పట్టారు. ఒక చేత రాజ్యాంగప్రతిని, మరో చేత డాక్టర్ అంబేద్కర్ పటాన్ని పట్టుకుని మీరు మతపరమైన రిజర్వేషన్లు కోరుతుంటే.. నిబద్ధత గల సభ్యులు ఎలా మౌనంగా ఉంటారనికిరణ్ రిజుజు అన్నారు.

# వివాహం భర్తకు భార్యపై యాజమాన్య హక్కు ఇవ్వదు:




వివాహం చేసుకున్నంత మాత్రాన భార్య కట్టుబానిస కాదు. వివాహం ఆమెపై భర్తకు యాజమాన్యం హక్కు ఇవ్వదని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. భార్య సమ్మతి లేకుండా తాను, ఆమె సన్నిహితంగా ఉన్న వీడియోను ఫేస్ బుక్ లో అప్ లోడ్ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. అలాంటి విడియో అప్ లోడ్ చేసిన వ్యక్తిపై దాఖలైన క్రిమినల్ కేసును కొట్టివేయాలని దాఖలైన పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించింది. వివాహం అన్నది పవిత్రమైన సంబంధం. నమ్మకం ఆ బంధానికి పునాది.. ఆ నమ్మకాన్ని ఉల్లంఘించడం వైవాహిక బంధాన్నిదెబ్బతిస్తుంది అని ధర్మాసనం పేర్కొంది. వివాహం భర్తకు భార్యపై యాజమాన్యం లేదా నియంత్రణ హక్కు ఇవ్వదని స్పష్టం చేసింది. వివాహం చేసుకున్న వ్యక్తి గోప్యతా హక్కును ఉల్లంఘించకూడదని న్యాయమూర్తి పేర్కొన్నారు. చార్జిషీటును రద్దుచేయాలని దాఖలు చేసిన దరఖాస్తునుజస్టిస్ వినోద్ దివాకర్ తోసిపుచ్చారు. ఫేస్ బుక్ లో సన్నిహిత వీడియో అప్ లోడ్ చేయడం ద్వారా ఆ వ్యక్తి వైవాహిక బంధం పవిత్రతను తీవ్రంగా ఉల్లంఘించాడన్నారు. భార్య స్వంత హక్కులు, కోరికలు, స్వతంత్రత కలిగిన వ్యక్తి .ఆమె శారీరక, స్వయంప్రతిపత్తి, గోప్యత గౌరవించడం భర్త నైతిక బాధ్యత అని న్యాయమూర్తి పేర్కొన్నారు. మీర్జాపూర్ లో ప్రద్యుమ్న యాదవ్ అనే వ్యక్తి పై ఐటీ చట్టం సెక్షన్ 67 కింద భార్య కేసుపెట్టింది. తనకు తెలియకుండా తాను అతడితో కలిసిఉన్న వీడియోను ఫోన్ లో చిత్రీకరించి ఫేస్ బుక్ లో పెట్టాడని, తన బంధువులకు, గ్రామస్తులకు షేర్ చేశాడని ఆమె ఆరోపించింది.

# కేరళ బిజెపి నూతన అధ్యక్షుడిగా రాజీవ్ చంద్రశేఖర్ ఎన్నిక



కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సోమవారం కేరళ బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.పార్టీ కేంద్ర పరిశీలకుడు ప్రహ్లాద్ జోషి బిజెపి రాష్ట్ర మండలి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. బిజెపి అధ్యక్ష పదవికి చంద్రశేఖర్ ఆదివారం రెండు సెట్ల నామినేషన్ పత్రాలను బిజెపి ప్రధాన కార్యాలయంలో దాఖలు చేశారు. చంద్రశేఖర్ నియామకాన్ని ప్రకటించేప్పుడు దిగిపోతున్న పార్టీ అధ్యక్షుడు కె.సురేంద్రన్, కేరళ రాష్ట్రానికి చెందిన ప్రముఖ బిజెపి నాయకులు, కేరళ పార్టీ ఇన్‌ఛార్జీ ప్రకాశ్ జావదేకర్ ఉన్నారు. సురేంద్రన్ తన ప్రసంగంలో గత 10 ఏళ్లలో కేరళలో బిజెపి గణనీయ అభివృద్ధిని సాధించిందన్నారు. రాజీవ్ చంద్రశేఖర్ మూడుసార్లు కర్ణాటక రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. అంతేకాక బిజెపి జాతీయ ప్రతినిధిగా పనిచేశారు. పైగా ఆయన కేరళ ఎన్‌డిఎ యూనిట్‌కు వైస్‌చైర్మన్‌గా ఉన్నారు. గుజరాత్‌లోని కేరళ తల్లిదండ్రులకు ఆయన జన్మించారు. కానీ ఆయన కుటుంబ మూలాలు త్రిస్సూర్‌కు చెందినవి. చంద్రశేఖర్ మామగారు టిపిజి నంబియార్ బిపిఎల్ గ్రూప్ వ్యవస్థాపకుడు.

# విదేశీ విద్యార్థులకు అమెరికాలో ఎఫ్ 1 వీసాల తిరస్కరణ

ఉన్నత చదువులకు అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులకు ఈ వార్త. అమెరికాలో విద్యాభ్యాసానికి వచ్చే విద్యార్థులకు ఇచ్చే ఎఫ్ –1 వీసాలు గత పదేళ్లలోనూ ఎన్నడూ లేనంతగా తిరస్కరణకు గురయ్యాయి. 2023–24 ఆర్థిక సంవత్సరంలో (అమెరికా ప్రభుత్వ ఆర్థిక సంవత్సరం అక్టోబర్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకూ) అమెరికాకు 6.79 లక్షల ఎఫ్ వన్ వీసాలకు దరఖాస్తులు వస్తే. వాటిలో 41 శాతం అంటే, 2.79 లక్షల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. అంతకు ముందు సంవత్సరం అంటే 2033 –23 లో మొత్తం 6.99 లక్షల దరఖాస్తులు వస్తే, 36 శాతం అంటే 2.53 లక్షలు తిరస్కరణకు గురయ్యాయి. ఏఏ దేశానికి చెందిన ఎన్ని ఎఫ్ 1 వీసాలు తిరస్కరణకు గురయ్యాయో అమెరికా విదేశాంగ శాఖ డేటా ప్రకటించనప్పటికీ, 2024 సంవత్సరం మొదటి 9 నెలల్లో భారతీయ విద్యార్థులకు జారీ చేసిన ఎఫ్ 1 వీసాల సంఖ్య 2023లో మొదటి 9 నెలల కాలంతో పోలిస్తే 38శాతం తగ్గాయి.గత పదేళ్లుగా అమెరికాకు అన్నివిదేశాలనుంచి వచ్చే విద్యార్థుల పీసా దరఖాస్తులలో దాదాపు సగం తిరస్కరణకు గురయ్యాయి. 201415 సంవత్సరంలో 8.56 లక్షల స్టూడెంట్ వీసా దరఖాస్తులు వస్తే.. 2019–20 కోవిడ్ సంవత్సరంలో అత్యంత తక్కువగా కేవలం 1.62 లక్షల దరఖాస్తులే వచ్చాయి.

# దేశంలో ర్యాగింగ్ మరణాల సంఖ్య 2020–2024లో 51

దేశవ్యాప్తంగా 2020–2024లో 51 ర్యాగింగ్ మరణాలు సంభవించాయని, ఇదే కాలంలో జరిగిన కోచింగ్ హబ్ కోటా ఆత్మహత్యలకు సమానమని ఓ నూతన నివేదిక వెల్లడించింది. సొసైటీ ఎగనెస్ట్ వాయలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్(సేవ్) తన 'స్టేట్ ఆఫ్ ర్యాగింగ్ ఇన్ ఇండియా 2020–2024' నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. ఫిర్యాదుల ప్రకారం మెడికల్ కాలేజ్‌లే 'హాట్‌స్పాట్స్' అని ఆ నివేదిక పేర్కొంది. వాస్తవానికి మొత్తం విద్యార్థుల్లో మెడికల్ విద్యార్థుల సంఖ్య 1.1శాతమే అయినప్పటికీ మెడికల్ కాలేజ్‌ల నుంచే 38.6 శాతం ఫిర్యాదులు అందాయి.

2020–2024లో సీరియస్ ఫిర్యాదులు 35.4 శాతం కాగా, 45.1 శాతం ర్యాగింగ్ మరణాలవి ఉన్నాయి. ఈ కాలంలో ర్యాగింగ్ కారణంగా 51 మంది చనిపోయారని, ఇది కోటాలో రిపోర్టయిన 57 విద్యార్థుల ఆత్మహత్యలకు దరిదాపని నివేదిక పేర్కొంది. మూడేళ్లలో అందిన ర్యాగింగ్ ఫిర్యాదులు 3156. ర్యాగింగ్‌కు గురైన వారిలో కొద్ది మందే ఫిర్యాదు చేయడానికి ధైర్యం చేసి ముందుకొచ్చారన్నది మరో వాస్తవం. చాలా మంది నిజానికి ఎలాంటి ఫిర్యాదులు చేయకుండానే గుంబనంగా కుమిలిపోతున్నారన్నది మరో వాస్తవం.

ర్యాగింగ్‌ను ఆపాలంటే ప్రతి కాలేజ్‌లో నిబద్ధత కలిగిన సెక్యూరిటీ గార్డ్‌లతో యాంటీ ర్యాగింగ్ స్వాడ్‌లను ఏర్పాటు చేయాలి. హాస్టళ్లలో సిసిటివి నిఘా పెట్టి భద్రతా సిబ్బంది, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, తల్లిదండ్రులు మానిటర్ చేసేలా చూడాలి. అంతేకాక ఫ్రెషర్స్‌కు సపరేట్ హాస్టల్స్ సదుపాయాన్ని కల్పించాలి, ఒకవేళ ర్యాగింగ్ జరిగితే 24 గంటల్లో దానికి సంబంధించిన పోలీస్ ఫిర్యాదు దాఖలు కావాలి అని నివేదిక పేర్కొంది.

# అమెరికాలో తెలుగు యువకుడి ఆత్మహత్య

ఆమెరికాలో ఉంటూ ఉద్యోగం పోయిందనే బాధతో, ఆర్థిక ఇబ్బందులతో ఓ తెలుగు యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మృతదేహాన్ని స్వదేశంకు తీసుకువచ్చేందుకు విరాళాలు కావాలని అతని సోదరుడు పెట్టిన పోస్టుతో ఈ విషయం బయటకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోకి కృష్ణ జిల్లా గుడివాడ రూరల్ దొండపాడుకు చెందిన అభిషేక్ కొల్లి, అతని సొందరుడు అరవింద్‌తో కలిసి పదేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తున్నారు. ఏడాది కిందట అతనికి వివాహం జరిగింది. భార్యతో కలిసి అరిజోనా రాష్ట్రం ఫీనిక్స్‌లో ఉంటున్నాడు.

అయితే ఇటీవల కాలంలో అభిషేక్ ఉద్యోగం పోయింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. ఆ ఇబ్బందులు తట్టుకోలేక.. డిప్రెషన్‌లోకి వెళ్లిన అతను శనివారం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. దీంతో అభిషేక్ భార్య ఆందోళన చెంది.. చుట్టుపక్కల వాళ్లకు సమాచారం ఇచ్చింది. దీంతో అంతా కలిసి గాలించారు. ఈ క్రమంలో పోలీసులు ఫిర్యాదు చేయడంతో వాళ్లు, వాలంటీర్లతో చుట్టుపక్కల అంతా గాలించారు. చివరకు అభిషేక్ మరణాన్ని అతని సోదరుడు అరవింద్ ధృవీకరించాడు. తన సోదరుడు అభిషేక్ మృతదేహాన్ని ఇండియా తీసుకుపోయేందుకు అరవింద్ గో ఫండ్ మీలో విరాళాలు సేకరిస్తున్నాడు.

# చక్కని ఆరోగ్యం



## రాత్రిపూట చపాతీ తింటున్నారా..?

చపాతీ రాత్రి భోజనానికి మంచి ఎంపిక. ఇందులో అధిక ఫైబర్ ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించి, ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గే లక్ష్యంతో ఉన్నవారికి చపాతీ మేలు చేస్తుంది. అయితే తగిన పరిమితిలో తీసుకోవడం అవసరం. మరీ ఎక్కువగా తింటే అనవసర సమస్యలు వస్తాయి. మనలో చాలా మంది రాత్రి భోజనానికి చపాతీకి ప్రాధాన్యత ఇస్తారు. చపాతీలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల రాత్రి చపాతీ తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. తద్వారా రాత్రిపూట చిరుతిండిని తగ్గించవచ్చు. మరింతగా రాత్రి సమయంలో కడుపుని తేలికగా ఉంచటంలో చపాతీ ముఖ్యపాత్ర పోషిస్తుంది. చపాతీలో ఉండే గోధుమల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది.

ఈ ఫైబర్ మీ ఆకలిని తగ్గిస్తుంది. కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఫైబర్ అధికంగా ఉన్న ఆహారం తినడం వలన ఎక్కువసేపు తినాలనిపించదు. రాత్రిపూట మీరు తక్కువ శారీరక చురుకుదనంతో ఉన్నప్పుడు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. చపాతీకి ఇతర ధాన్యాలతో పోలిస్తే తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఉదాహరణకు తెల్ల బియ్యం రక్తంలో చక్కెరను త్వరగా పెంచుతుంది. కానీ చపాతీ రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది. ఇది రక్తంలో చక్కెర పెరగడం, తగ్గడం వంటి సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉపకారం చేస్తుంది. చపాతీలో ఉన్న ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల పేగుల కదలిక సజావుగా ఉంటుంది. మలబద్ధకం వంటి సమస్యలు నివారించబడతాయి. రాత్రిపూట అసౌకర్యం, ఉబ్బరాన్ని తగ్గించడానికి చపాతీ సహాయకంగా ఉంటుంది. బియ్యం లాంటి ఇతర ఆహారాలతో పోలిస్తే చపాతీ తేలికగా ఉంటుంది. ఇది రాత్రిపూట జీర్ణం కావడానికి సులభంగా ఉంటుంది. బియ్యం కంటే తేలికగా జీర్ణం అయ్యే గుణం ఉండటం వల్ల రాత్రిపూట కడుపులో భారంగా లేకుండా ఉంటుంది. చపాతీ తినడం మీ బరువు నిర్వహణలో కూడా సహాయపడుతుంది. చపాతీ తగిన మోతాదులో తింటే అది మీకు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఎక్కువగా తినకుండా నిరోధిస్తుంది. ఈ విధంగా మీరు మీ బరువును సరిగా నియంత్రించుకోవచ్చు. చపాతీని ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణించవచ్చు. కానీ ఎక్కువగా తినడం కేలరీలు అధికంగా ఉండే పరిస్థితిని కలిగిస్తుంది. కాబట్టి మీకు కావలసినంత మాత్రమే తినడం ద్వారా మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## ఎముకల బలానికి ఇవి తప్పకుండా తినండి..!



నువ్వులు చిన్నవే అయినా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలిగి ఉన్నాయి. ఇవి ఎముకల బలాన్ని పెంచి చర్మానికి పోషణ అందిస్తాయి. జుట్టు పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. మధుమేహాన్ని నియంత్రించడంలో, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతాయి. రోజూ తగిన మోతాదులో నువ్వులు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చు. మన వంటగదిలో ప్రతిరోజూ ఉపయోగించే వస్తువులు చాలా పోషకాలతో నిండినవే.. అందులో చిన్న నువ్వులు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటాయి. ఈ చిన్న గింజ మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందిస్తుంది. నువ్వులు ఎముకల కోసం ఎంతో మంచి ఆహారం. ఇందులో కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచి ఎముకల సమస్యలు దూరం చేస్తాయి. వృద్ధాప్యంలో ఎముకల నష్టాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. నువ్వులు చర్మానికి మంచి పోషకాలు అందిస్తాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ E ఉంటాయి. ఇవి చర్మానికి నష్టం కలిగించే విషయాలను తగ్గించి వృద్ధాప్య లక్షణాలను ఆలస్యం చేస్తాయి. చర్మానికి తేమను అందించి మెరుపు తెచ్చేలా చేస్తాయి. జుట్టు సమస్యలు ఉన్నవారికి నువ్వులు వరంగా మారుతాయి. ఇందులో ఐరన్, జింక్, B విటమిన్లు ఎక్కువగా ఉన్నాయి. ఇవి జుట్టు రాలిపోవడాన్ని తగ్గించి అకాల బూడిదను నివారిస్తాయి. జుట్టు పెరుగుదలకు కూడా ఇది చాలా మంచిది. నువ్వులు గుండె ఆరోగ్యానికి కూడా మంచివి. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. గుండె జబ్బుల నుంచి రక్షణ కల్పిస్తాయి. మధుమేహంతో బాధపడేవారికి నువ్వులు చాలా మంచివి. ఇందులో ఫైబర్, మెగ్నీషియం, కొవ్వులు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయి. జీర్ణవ్యవస్థ సజావుగా ఉండాలంటే ఫైబర్ చాలా ముఖ్యం. నువ్వుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. ప్రేగు కదలికలు సరిగా ఉండేందుకు నువ్వులు సహాయపడతాయి. నువ్వులు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో జింక్, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. శరీరంలోని సహజ రోగనిరోధక శక్తి బలపడుతుంది. మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను కాపాడటంలో నువ్వులు సహాయపడతాయి. లిగ్నన్లు, కొవ్వు ఆమ్లాలు హార్మోన్ల పనితీరును సరిచేయడంలో, పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఉపయోగపడుతాయి.

## ప్రతి రోజూ బొప్పాయి తింటున్నారా..?

బొప్పాయి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, చర్మాన్ని అందంగా ఉంచుతుంది. గుండె ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. కానీ ఎక్కువగా తీసుకుంటే కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. బొప్పాయి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన పండు. ఇందులో అనేక పోషకాలు ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. చర్మ సమస్యలు తగ్గుతాయి. అయితే బొప్పాయిని పరిమితమైన మోతాదులోనే



తీసుకోవాలి. ఒకవేళ ఎక్కువగా తీసుకుంటే కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. బొప్పాయిలో పాపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది శక్తివంతమైన అలెర్జీ కారకం. కొంతమందికి ఎక్కువ మోతాదులో బొప్పాయి తినడం వల్ల అలెర్జీ లక్షణాలు కనిపించవచ్చు. ఎక్కువ పాపైన్ తీసుకోవడం వల్ల చర్మంపై దద్దుర్లు, నోటి గందరగోళం, వాంతులు వంటి సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి అలెర్జీకి గురయ్యే అవకాశమున్నవారు ఎక్కువగా బొప్పాయి తినకపోవడం మంచిది. బొప్పాయిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు చాలా సహాయపడుతుంది. అయితే ఎక్కువ మోతాదులో ఫైబర్ తీసుకుంటే రక్తంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల విరేచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు రావచ్చు. జీర్ణక్రియ సరిగా లేకపోవడం వల్ల మలబద్ధకం కూడా ఎదురవుతుంది. అందువల్ల ఫైబర్‌ను సమతుల్యంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. గర్భిణీ స్త్రీలు పండని లేదా సగం పండిన బొప్పాయిని తినకూడదు. బొప్పాయిలోని పాపైన్ గర్భిణీ స్త్రీల శరీరంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఇది కడుపులోని బిడ్డకు హాని కలిగించే ప్రమాదం ఉంది. కాబట్టి గర్భిణీ స్త్రీలు పూర్తిగా పండిన బొప్పాయినే తినాలి లేదా డాక్టర్ సలహా తీసుకుని తీసుకోవడం మంచిది. కడుపు సమస్యలతో బాధపడేవారు బొప్పాయిని తరచూ తినకపోవడమే మంచిది. బొప్పాయిలోని ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు సమస్యలను పెంచే అవకాశాలు ఉంటాయి. కడుపులో మంట లేదా ఇతర సమస్యలు ఉన్నవారు బొప్పాయిని పరిమితంగా తీసుకోవాలి. మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారు, అలెర్జీ ఉన్నవారు బొప్పాయి తినడానికి ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. బొప్పాయిలో ఉండే కొన్ని రసాయనాలు ఈ సమస్యలను తీవ్రతరం చేసే ప్రమాదం ఉంది. అందువల్ల ఈ పరిస్థితుల్లో ఉన్నవారు బొప్పాయి తినేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.



## నీళ్లు ఎక్కువ తాగినా నష్టమేనండోయ్..!

ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ కారణంగా వాపు, వికారం, వాంతులు ఇలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఎక్కువ నీళ్లు తాగితే బ్లడ్ వాల్యూమ్ పెరుగుతుంది. గుండెపై అధిక ఒత్తిడి పడుతుంది. ఛాతిలో నొప్పిగా అనిపిస్తుంది. అతిగా నీళ్లు తాగడం వల్ల కాళ్లలో వాపులు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి సరిపడా నీరు మాత్రమే తీసుకోండి. మరీ ఎక్కువగా తాగితే సమస్యలు వస్తాయి. నీరు ఆరోగ్యానికి చాలా అతి ముఖ్యమైన అవసరం. రోజూ కనీసం 3-5 లీటర్ల నీరు తాగాలని వైద్యులు చెబుతుంటారు. ఇది వారి సామర్థ్యాన్ని బట్టి ఉంటుంది. అయితే కొంతమంది నీళ్లు మరీ ఎక్కువగా తాగుతుంటారు. ఇది సరైనది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా చేయటం వల్ల తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉన్నాయని చెబుతున్నారు. నీళ్లు ఎక్కువగా తాగటం వల్ల కలిగే అనారోగ్య సమస్యలేంటో తెలుసుకుందాం. ఎక్కువగా నీళ్లు తాగడం వల్ల కిడ్నీలకు ఇబ్బందికరంగా మారుతుంది. కిడ్నీలు నీళ్లని ఫిల్టర్ చేయలేవు. కిడ్నీలపై అధిక భారం పడుతుంది. ఎక్కువ నీళ్లు తాగడం వల్ల బాడీ ఎలక్ట్రోలైట్స్ (లవణాలు) కోల్పోవాల్సి ఉంటుంది. దీంతో ఎలక్ట్రోలైట్ ఇన్ బాలన్స్ జరిగి కండరాల నొప్పులు, కండరాల బలహీనత ఇలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఎక్కువ నీళ్లు తాగడం వల్ల పదేపదే మూత్ర విసర్జన చేయడం, దాని కారణంగా నిద్ర పట్టకపోవడం ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతాయి. ఎక్కువ నీళ్లు తాగడం వల్ల సోడియం లెవెల్స్ పడిపోతాయి. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ కారణంగా వాపు, వికారం, వాంతులు ఇలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఎక్కువ నీళ్లు తాగితే బ్లడ్ వాల్యూమ్ పెరుగుతుంది. గుండెపై అధిక ఒత్తిడి పడుతుంది. ఛాతిలో నొప్పిగా అనిపిస్తుంది. అతిగా నీళ్లు తాగడం వల్ల కాళ్లలో వాపులు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి సరిపడా నీరు మాత్రమే తీసుకోండి. మరీ ఎక్కువగా తాగితే సమస్యలు వస్తాయి. ఎక్కువ నీళ్లు తాగడం వల్ల జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. అజీర్తి, కడుపు ఉబ్బరంతో పాటుగా ముఖ్యమైన పోషకాలని కోల్పోవడం లాంటి ఇబ్బందులు వస్తాయి. రోజుకి 3-5 లీటర్లు నీళ్లు తాగాలి. అంటే 8 నుంచి 12 గ్లాసులు మాత్రమే. లేత పసుపు రంగులో యూరిన్ వస్తే హైడ్రేట్‌గా ఉన్నట్లు అదే ముదురు పసుపు రంగులో మూత్రం వస్తే డీహైడ్రేషన్ బారిన పడినట్లు అర్థం. అలాంటి సమయంలో నీళ్లు ఎక్కువగా తాగాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## పల్లీలు చేసే హెల్త్ మ్యాజిక్..?

వేరుశెనగలు పోషక విలువలతో నిండిపోయిన అద్భుతమైన ఆహారం. వీటిలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు ఉండడంతో మన శరీరానికి అనేక రకాల లాభాలను అందిస్తాయి. మధుమేహం, గుండె ఆరోగ్యం, మెదడు శక్తిని మెరుగుపరిచే గుణాలు వీటిలో ఉంటాయి. అందుకే రోజువారీ ఆహారంలో వేరుశెనగలను చేర్చడం చాలా మంచిది. మనం సాధారణంగా బాదం, పిస్తా, జీడిపప్పుల గురించి ఎక్కువగా వింటాం. వాటిని చాలా ఆరోగ్యకరంగా భావిస్తాం. అయితే వేరుశెనగల్లో ఉన్న పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. వేరుశెనగలు రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. వేరుశెనగలో మాంగనీస్ అనే ఖనిజం ఉంటుంది. ఈ మాంగనీస్ స్టార్చ్ కొవ్వులను మార్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది మధుమేహం ఉన్నవారికి ఎంతో సహాయపడుతుంది. క్రమంగా చక్కెర స్థాయిలను నియంత్రించడంలో వేరుశెనగలు ఉపయోగపడతాయి. అందువల్ల వేరుశెనగలను ఆహారంలో చేర్చడం వల్ల మధుమేహ నియంత్రణకు సహకారం అందుతుంది. వేరుశెనగల్లో రెస్వెరాట్రాల్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండెకు చాలా మంచిదని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఈ యాంటీఆక్సిడెంట్ గుండె కవాటాలను బలపరుస్తుంది. అలాగే గుండెపోటు వంటి ప్రమాదాలను తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే వేరుశెనగలను తరచూ తినడం ద్వారా మంచి ఫలితాలు



పొందవచ్చు. వేరుశెనగలో పాలీఫెనాల్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది యవ్వనాన్ని కాపాడటంలో సహాయపడుతుంది. వృద్ధాప్యంతో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలను వేరుశెనగలు నివారిస్తాయి. ఎప్పుడూ ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపించాలనుకుంటే వేరుశెనగలు మీకు మంచి మిత్రులుగా ఉంటాయి. వేరుశెనగల్లో అమైనో ఆమ్లం ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది మెదడులో సెరోటోనిన్ అనే హార్మోన్ విడుదలకు సహాయపడుతుంది. సెరోటోనిన్ మెదడు కార్యకలాపాలను మెరుగుపరచడంలో జ్ఞాపకశక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విద్యార్థులు, మేధస్సు కోసం శ్రమిస్తున్నవారు వేరుశెనగలను తినడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. వేరుశెనగల్లో రాగి, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. ఇవి శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వులను అందించి ఫిట్‌గా ఉంచుతాయి. శారీరక ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవాలంటే వేరుశెనగలు మంచి ఆహారంగా పరిగణించవచ్చు. వేరుశెనగలో ఉండే పోషకాలు మహిళల గర్భాశయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. గర్భాశయంలో కణితులు, తిత్తుల సమస్యలను నివారించడంలో వేరుశెనగలు సహకరిస్తాయి. గర్భిణీ స్త్రీలకు అవసరమైన ఫోలిక్ ఆమ్లం కూడా వేరుశెనగలో ఉంది. ఇది గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

## తమలపాకుతో లవంగాలు కలిపి తింటే ఎన్ని లాభాలో...?

లవంగాలు, తమలపాకులు తినడం వల్ల కఫం తగ్గుతుంది. అలాగే, ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనం ఇస్తుంది. శ్వాసకోశ వ్యాధులలో ఉపశమనం అందిస్తుంది. తమలపాకులు, లవంగాలు రెండూ మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహానికి ఉపయోగపడుతుంది. తమలపాకు, లవంగాలను కలిపి తినడం వల్ల శరీరానికి విటమిన్ సి, విటమిన్ కె, కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం, ఫైబర్, థయామిన్, యూజినాల్ ఇంకా



అనేక యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. తమలపాకులు, లవంగాలు రెండూ పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వీటిని కలిపి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తమలపాకులో జీర్ణవ్యవస్థను మెరుగుపరిచే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. లవంగంలో యూజినాల్, ఫైబర్ ఉంటాయి. ఇది ఆమ్లత్వం, అజీర్ణం, గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. లవంగాలు, తమలపాకులలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. అవి నోటి నుండి బ్యాక్టీరియాను తొలగించడం ద్వారా శ్వాసను తాజాగా ఉంచుతాయి. నోటి దుర్వాసనను తొలగిస్తాయి. లవంగాలు, తమలపాకులు రెండూ యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ అంశాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది వ్యాధులను నివారిస్తుంది. లవంగాలు, తమలపాకులు తినడం వల్ల కఫం తగ్గుతుంది. అలాగే, ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనం ఇస్తుంది. శ్వాసకోశ వ్యాధులలో ఉపశమనం అందిస్తుంది. తమలపాకులు, లవంగాలు రెండూ మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహానికి ఉపయోగపడుతుంది.

# సినిమా




## 10 రోజుల్లో 'కోర్ట్' వసూళ్లు ఎంత?

కొన్నిసార్లు అదృష్టం కలిసొచ్చి చిన్న సినిమాలు సూపర్ హిట్ అవుతుంటాయి. రెండు మూడు రెట్ల లాభాలు గడించేస్తుంటాయి. అలా రీసెంట్ టైంలో 'కోర్ట్' మూవీ సూపర్ హిట్ అయింది. నాని నిర్మించిన ఈ చిత్రం ఊహించని వసూళ్లు సాధిస్తోంది. తాజాగా ఓ రికార్డ్ మార్క్ చేరుకుంది. కేవలం రూ.9-10 కోట్లతో నిర్మించిన కోర్ట్ మూవీ.. రిలీజ్ కి ముందు ఓటీటీ డీల్ పూర్తయింది. అలా సేఫ్ జోన్ లోకి వెళ్లింది. ఇక థియేటర్లలోకి వచ్చిన తర్వాత ప్రీమియర్ల నుంచి హిట్ టాక్ సొంతం చేసుకుంది. తొలి వీకెండ్ లోనే లాభాల్లోకి వెళ్లిపోయిన ఈ చిత్రం.. 10 రోజుల్లో రూ.50 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేశారు. మైనర్ బాలికల రక్షణ కోసం ఉన్న పోక్సో చట్టం బ్యాక్ డ్రాప్ స్టోరీతో కోర్ట్ మూవీ తీశారు. మంగపతిగా శివాజీ, లాయర్ గా ప్రియదర్శి చేయగా.. టీనేజీ ప్రేమికులుగా హర్ష రోషన్, శ్రీదేవీ ఆకట్టుకున్నారు. ఈ చిత్ర డిజిటల్ హక్కుల్ని నెట్ ఫ్లిక్స్ దక్కించుకుంది. మరి ఎప్పుడు స్ట్రీమింగ్ చేస్తారనేది చూడాలి?

## అల్ట్రా స్టైలిష్ లుక్‌లో సూపర్ ట్రెండీగా ఫరియా అబ్దుల్లా కొత్త లుక్ అభిమానులు ఫిదా





## 'దేవర' కోసం జపాన్‌కు ఎన్టీఆర్

జపాన్‌లో కూడా 'దేవర: పార్ట్ 1' సందడి చేయబోతుంది. ఈ క్రమంలో జపాన్‌లో తన సినిమా ప్రమోషన్ కోసం జూనియర్ ఎన్టీఆర్ జపాన్‌కు వెళ్లారు. మార్చి 28న రెగ్యులర్, ఐమాక్స్ ఫార్మాట్‌లలో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తన భార్య ప్రణీతతో కలిసి ఎన్టీఆర్ ఆదివారం బెంగళూరు విమానాశ్రయంలో జపాన్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి అభిమానులతో కలిసి సినిమాని చూడబోతున్నారు. మొత్తానికి ఈ పర్యటనలో ఎన్టీఆర్ స్పీచ్‌లు, అక్కడి ప్రేక్షకులతో గడిపే ఎన్టీఆర్ ప్రత్యేక క్షణాల కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా ఇండియన్ సినిమా గ్లోబలైజ్ అయిపోయింది. వరల్డ్ వైడ్‌గా ఇండియన్ సినిమాకి ఫ్యాన్స్ పెరిగిపోవడంతో పాటు కోట్లు కాసులు కురిపించే విధంగా మార్కెట్ భారీ స్థాయిలో పెరిగిపోయింది. అలాగే, ఓవర్సీస్ మార్కెట్ కూడా ఇండియన్ సినిమాకి పెద్ద బలంగా మారింది.

## భైరవిగా తమన్నా అద్భుతంగా నటించారు

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్‌పై డి.మధు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమన్నా నాగ సాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ అంచనాలని నెక్స్ లెవెల్‌కి తీసుకెళ్ళింది. ఈ సినిమా ఏప్రిల్ 17న థియేటర్స్ లో విడుదల కానుంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ యాక్షన్‌ను కథలలో అద్భుతంగా మిళితం చేయడంలో పేరుతెచ్చుకున్న సంపత్ నంది ఓదెల 2ని పర్యవేక్షిస్తున్నారు. ప్రెస్‌మీట్‌లో హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ "ఓదెల సినిమాని డైరెక్టర్ అశోక్ చాలా అద్భుతంగా తీశారు. ఆ సినిమా చూసినప్పుడే దానికి పార్ట్ 2 ఉండాలని భావించాను. సంపత్ నంది పార్ట్- 2 ఐడియా చెప్పినప్పుడు ఆసక్తికరంగా అనిపించింది. ఇది ఈజీ జోనర్ కాదు. ఒక పల్లెటూరి కథని ఇంత ఆసక్తికరంగా థ్రిల్లింగ్ గా చెప్పడం మామూలు విషయం కాదు. డైరెక్టర్ అశోక్ సినిమాని నెక్స్ లెవెల్‌లో తీశారు"అని అన్నారు. మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ "సినిమాలో భైరవి పాత్రలో తమన్నా చాలా అద్భుతంగా నటించారు. ఈ పాత్ర తమన్నా కోసమే పుట్టింది. ఆమెను వెతుక్కుంటూనే వెళ్ళింది"అని పేర్కొన్నారు. నిర్మాత డి.మధు మాట్లాడుతూ "మహా కుంభమేళాలో రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్‌కి చాలా అద్భుతమైనటువంటి స్పందన వచ్చింది. చాలా ఆర్గానిక్‌గా ఒక విలేజ్‌లో జరిగే స్టోరీ ఇది. కంటెంట్ ని నమ్ముకుని ఎక్కడా రాజీపడకుండా ఈ సినిమా చేయడం జరిగింది. తమన్నా ఈ సినిమాలో అద్భుతంగా నటించారు"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అశోక్ తేజ, పూజ, వశిష్ట సింహ, నాగమహేష్, గగన్ పాల్గొన్నారు.






## వికటకవి సిరీస్‌కు ఉత్తమ దర్శకుడిగా అవార్డు.. బాధ్యత పెరిగిందన్న ప్రదీప్

హిందూస్తాన్ టైమ్స్ ఓటీటీ ప్లే అవార్డ్స్ 2025 మూడవ ఎడిషన్ మార్చి 22న ముంబైలో ఘనంగా జరిగింది. అపరశక్తి ఖురానా, కుబ్రా సైత్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులకు అవార్డులు దక్కాయి. 'డిస్పాచ్' సినిమాకుగానూ ఉత్తమ నటుడిగా మనోజ్ బాజ్‌పాయ్, 'భామ కలాపం 2' చిత్రానికిగానూ ఉత్తమ నటిగా ప్రియమణి, 'ది రాణా దగ్గుబాటి షో'తో ఉత్తమ టాక్ షో హోస్ట్‌గా రానా దగ్గుబాటితో సహ పలువురికి అవార్డులు ప్రదానం చేశారు. జీ5లో స్ట్రీమ్ అవుతున్న సూపర్ హిట్ సిరీస్ వికటకవికి గాను ప్రదీప్ మద్దాలి ఉత్తమ దర్శకుడిగా అవార్డు అందుకున్నారు. నిఖిల్ అద్వానీ (ఫ్రీడమ్ ఎట్ నైట్)తో కలిసి ఉత్తమ దర్శకుడు (వెబ్ సిరీస్) అవార్డును ప్రదీప్ మద్దాలి పంచుకున్నారు. అనంతరం ప్రదీప్ మద్దాలి.. హిందూస్తాన్ టైమ్స్ ఓటీటీ ప్లే అవార్డ్స్‌కు, అతని తల్లిదండ్రులకు, సిరీస్ యూనిట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపుతో తనపై బాధ్యత మరింత పెరిగినట్లు చెప్పారు.

# ఆ నలుగురికే ఛాన్స్!

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం మంత్రి పదవి రేసులో పలువురు ఎమ్మెల్యేల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వారిలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఇబ్రహీంపట్నం మల్‌రెడ్డి రంగారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు ఉన్నారు. అయితే, అధిష్టానం ఎవరివైపు మొగ్గుచూపితే వారికే మంత్రి పదవి ఖాయం. ఈ అంశంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక, కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు సేకరించింది. ఆ వివరాల ఆధారంగా మంత్రి పదవులు కేటాయింపు ఉంటుంది.

**రేవంత్ ఇంటికిక్యూ కడుతున్న ఆశావహులు**

తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం అమోద ముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పెద్దలు మంత్రి వర్గ విస్తరణకు సానుకూల సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. తాజా మంత్రి వర్గ విస్తరణలో కనీసం నలుగురికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉన్నట్టు సమాచారం. మంత్రి పదవులతో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులను సైతం భర్తీ చేయనున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు. సీఎం రేవంత్ బృందం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశం అయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఈ భేటీలో పాల్గొ న్నారు.కాంగ్రెస్ పెద్దలతో జరిగిన భేటీలో తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరికి అవకాశం కల్పించాలనే అంశాలపై చర్చించారు. దీంతో పాటు ఏప్రిల్ 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే అంతర్జాతీయ అంతర్జాతీయ సదస్సుపై సుదీర్ఘంగా చర్చించినట్లు కాంగ్రెస్ వర్గాలు వివరించాయి. హైదరాబాద్‌లో జరిగే భారత సంవిధాన్ సమావేశాలకు సుమారు 80 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.ఢిల్లీలో కాంగ్రెస్ కీలక నేతలతో జరిగిన భేటీలో తెలంగాణ మంత్రి వర్గ విస్తరణపై ఎక్కువగా చర్చ జరిగినట్టు నేతలు వివరించారు. ప్రస్తుతం తెలంగాణ మంత్రి వర్గంలో ఆరుగురి కి చోటు కల్పించేందుకు అవకాశం ఉంది. ప్రస్తుతానికి నలుగురికి అవకాశం కల్పించాలని భావిస్తున్నారు. మిగిలిన రెండు ఖాళీలను మరో సారి భర్తీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై ఇప్పటికే పలుమార్లు చర్చలు జరగడంతో కూర్పుపై ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది.

**మంత్రి వర్గంలో చోటు దక్కేది వీరికే?**

2023లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి వర్గంలో చోటు కల్పిస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే మంత్రి వర్గంలో ఉండటంతో ఇద్దరికి అవకాశం ఇవ్వడంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కాంగ్రెస్‌లో చేరే సమయంలో హామీ ఇవ్వడంతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని చెబుతున్నారు.పెద్దపల్లి మాజీ ఎంపీ, చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్‌కు కూడా మంత్రి పదవి దక్కుతుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలకు ముందు పార్టీలో చేరే సమయంలో మంత్రి పదవిపై హామీ ఇచ్చినట్టు చెబుతున్నారు.నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి పేరు కూడా తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రి వర్గంలో ఎవరికి స్థానం దక్కలేదు.మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికు కూడా మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో సీఎం హామీ ఇచ్చారు. తాజా విస్తరణలో ఆయనకు కూడా చోటు దక్కుతుందని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మంత్రి వర్గంలో ఆరు ఖాళీలను భర్తీ చేస్తే ఎస్టీ, మైనార్టీవర్గాలకు చోటు దక్కనుంది.మల్రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఐలయ్య, ఆది శ్రీనివాస్, బాలూనాయక్, మురళీనాయక్, రాంచంద్రునాయక్, ప్రేమ్ సాగర్ రావు పేర్లపైన కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. డిప్యూటీ స్పీకర్‌గా లంబాడా వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు అవకాశం కల్పించనున్నారు. చీఫ్ విప్ పదవిగా ఆది శ్రీనివాస్ పేరు ప్రచారం జరుగుతోంది.

మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా

తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం కూర్పు, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చ జరిగినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. అన్ని విషయాలపై లోతుగా సమాచారం తీసుకున్నారని త్వరలో అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని ఆశి స్తున్నట్టు చెప్పారు. తమ నుంచి సమగ్ర సమాచారం తీసుకున్నారని తుది నిర్ణయం ఏఐ సీసీ తీసుకుంటుందని పీసీసీ అధ్యక్షుడు వివరించారు. తెలంగాణ మంత్రి వర్గ విస్తరణపై త్వరలో ప్రకటన ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం వెలికితీత

-మొదటిపేజీ తరువాయి

బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు.



వారికోసం కేంద్ర రాష్ట్ర సంస్థలకు చెందిన అనేక విభాగాల రెస్క్యూ సిబ్బంది రాత్రింబవళ్లు మూడు షిఫ్టులుగా అన్వేషణ చేస్తున్నారు. సహాయక చర్యలకు అనేక అడ్డంకులు వస్తున్న వాటిని అధిగమిస్తూ మృతదేహాల వెలికితీతకు శాయశక్తుల శ్రమిస్తున్నారు. 8 మందిలో 16వ రోజు గురుపత్ సింగ్ మృతదేహం లభ్యం కాగా బయటకు తీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగుతుండగా ఈ రోజు రెండో కార్మికుడి మృతదేహం కనిపించింది. మిగిలిన ఆరుగురి మృతదేహాల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## దేవుళ్లని మోసం చేసిన రేవంత్‌కు రైతులను మోసం చేయడం ఓ లెక్క'

-మొదటిపేజీ తరువాయి

రూ 2లక్షల రుణమాఫీ మీద రైతులు కాంగ్రెస్ నేతలను నిలదీయండి. రైతుబంధు ఎగ్గొట్టింది. కరోనా కష్ట కాలంలో కూడా కేసీఆర్ రైతు బంధు అందించారు. కాంగ్రెస్ మాటలే తప్ప చేతలు లేవు. ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వడం లేదు. సర్పంచులకు, చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదు. సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా రైతుల పక్షాన నిలదీస్తాం' అని హరీష్ రావు స్పష్టం చేశారు.

## ముఖ గుర్తింపు అటెండెన్స్ ప్రక్రియ విరమించుకోవాలి

**పెద్దపల్లి :** రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో పని చేసే ఉద్యోగుల ముఖ గుర్తింపు జియో అటెండెన్స్ సిస్టమ్ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్–1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితోపాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి. రాజశేఖర్, ఎ శ్రీనివాస్, రమేష్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైద్య ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మొబైల్ ఎనేబుల్డ్ ఫేషియల్ అథెంటిఫికేషన్ అండ్ జియో ఫీల్డ్ హాజరు అమలు చేయుట కు ఉద్యోగుల వివరాల సేకరణకు విడుదల చేసిన సర్క్యులర్ వెంటనే రద్దు చేయాలని ఉద్యోగుల పక్షాన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ సిస్టం మొదటగా ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టి పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాలు, పల్లె దావఖాన, బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, పలు ఇనిస్టిట్యూషన్లలో ఈ సిస్టం అమలు

## స్పీకర్ వ్యాఖ్యలు నాకు బాధ కలిగించాయి



**హైదరాబాద్:** స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న మీరు అలా మాట్లాడటం బాధకరమన్నారు. తాను ఏం తప్పు చేశానని, మీకు ఎందుకు అలా వినాలనిపించలేదని స్పీకర్‌ను ప్రశ్నించారు. విషయంపైనే మాట్లాడానుతప్ప ఎక్కడా పరిధి దాటలేదన్నారు. అయినా తనను అలా వినబుద్ధికావడం లేదని ఎలా అంటారన్నారు. తనపై వ్యాఖ్యలను స్పీకర్ ఉపసంహరించుకోవాలన్నారు. శాసనసభలో సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. "సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంటుంది. నిన్న మీరు అన్నటువంటి మాటలు చాలా బాధాకరం. తాను మాట్లాడుతున్న సందర్భంలో సబ్జెక్టునుంచి ఎక్కడా డీవియేట్ కాలేదు. మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ సమస్యలపై మాట్లాడుతానని ముందే సమాచారం ఇచ్చాను. అవకాశం కోసం సాయంత్రం వరకు నిరీక్షించా. రాత్రి 8 గంటలకు మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించారు. రెండు నిమిషాల్లో పూర్తిచేయాలన్నారు.

తాను మాట్లాడుతుండగా.. నాకే వినబుద్ధి అవడలేదని, మీరంతా ఎలా వింటున్నారో అని మీరు అనడం నాకు చాలా బాధకలిగించింది. ఒక మహిళగా, సీనియర్ సభ్యురాలినైనా తాను ఎక్కడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. ఎందుకంటే సభలో ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు అంతా మాట్లాడినప్పటికీ.. జీరో అవర్‌లో ఒకటే సబ్జెక్ట్ మాట్లాడాలని, అసభ్య పదజాలం మనం ఉపయోగించకూడదని కొత్తగా వచ్చిన మా సభ్యులకు చెబుతాను. ఒకరికి చెప్పగలిగిన స్థాయిలో ఉన్న తనను మీరు మాట్లాడిన మాటలు చాలా బాధ కలిగించాయి. సబ్జెక్టును మించి ఒక విషయం కూడా బయటకు జరుగలేదు. అలాంటి సమయంలో మీరు మాట్లాడిన మాటలు నాకు బాధ కలించాయి. సభలో నిరసనల మధ్య తనకు సరిగా వినపడలేదని, వాకౌట్ చేసి బయటకు వెళ్లిన తర్వాత మా సభ్యులు చెప్పారు. నేను ఎప్పుడూ కూడా ఒకరితో మాటపడలేదు, ఎక్కడున్నా క్రమశిక్షణతో ఉన్నాను. తాను తప్పేంమాట్లాడానో చెప్పండి. నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడానే తప్ప మరో విషయం కాదు. మీ వ్యాఖ్యలు మంచిగనిపిస్తే రికార్డుల్లో కొనసాగించండి. లేదంటే ఉపసంహరించుకోవాలి. సభాపతిగా మా హక్కులు కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌ది. అధికార పక్షానికి నచ్చకపోతే బాగాలేదని చెప్పాలి. గతంలో కూడా మహిళలను ఉద్దేశించి ముఖ్యమంత్రి అభ్యంతరకరంగా మాట్లాడారని, అయినప్పటికీ నిలుచుని మానంగా నిరసన తెలిపాం. ఇలాంటివి మరోసారి జరగకూడదని, సభా సంప్రదాయాలకు మంచిదికాదు' అని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు లక్ష్మారెడ్డి సూచించారు. కాగా, స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలంటే తనకు ఎనేలని గౌరవం ఉందన్నారు. తనకు 8 మంది సోదరీమణులు ఉన్నారని, మహిళలను గౌరవిస్తానని చెప్పారు. 'మిమ్మల్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. తాను ఈ సీటు మీద ఉండి తమను అన్నానని అనుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు ఇరువైపుల నుంచీ రన్నింగ్ కామెంట్ వస్తున్నది. దీంతో వారు మాట్లాడేది నాకే వినబుద్ధి అవుతలేదు. మీకు వినబడుతున్నదా అని అన్నాను. మిమ్మల్ని ఉద్దేశించి అలా అనలేదు. మీ మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకుంటున్నాను.' అని చెప్పారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై సుప్రీం అసహనం

-మొదటిపేజీ తరువాయి

స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని... ఒక ఎమ్మెల్యే అయితే కాంగ్రెస్ టికెట్ మీద లోకసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని బీఆర్ఎస్ నేత పిటిషన్ పై వాదనలు వినిపించారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఏం నిర్ణయం తీసుకుంటారు, ఫిర్యాదులపై 4 వారాల్లో షెడ్యూల్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కానీ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు కూడా ఇవ్వలేదు. ధర్మాసనం జోక్యం చేసుకున్నాక నామమాత్రంగా నోటీసులిచ్చారు. మూడు వారాల్లో రిప్లై ఇవ్వాలని ఫిబ్రవరి 13వ తేదీన స్పీకర్ నోటీసులు జారీ చేశారు. నెల రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోవలేదు. మేం చేసిన ఫిర్యాదుకు ఏడాది గడుస్తున్నా స్పీకర్ షెడ్యూల్ చేయలేదు. యధేచ్ఛగా ఫిరాయింపులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుకున్న స్పీకర్ చర్యలు తీసుకోవడం లేదని' కౌశిక్ రెడ్డి పిటిషన్ పై సీనియర్ లాయర్ సుందరం వాదనలు వినిపించారు.ఫిర్యాదు వచ్చి ఎన్ని రోజులు అవుతుందని ధర్మాసనం ప్రశ్నించింది. కాలయాపన చేసే విధానాలు మానుకోవాలని, ఎమ్మెల్యేల పదవీకాలం పూర్తయ్యేవరకు కాలయాపన చేస్తారా అంటూ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ప్రతివాదులను ప్రశ్నించింది. ఇలాంటి కేసుల్లో రాజ్యాంగ ధర్మాసనాలు కొన్ని తీర్పులు ఇచ్చాయని, ఫిర్యాదులపై పలానా సమయంలో తేల్చాలని తీర్పులు చెప్పలేమని జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేమని, వాటిని కాదని ఈ అంశంలో ఎలా ముందుకు వెళ్లగలమని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం, స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి, పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రతివాదులుగా ఉన్నారు.మరోవైపు ఎమ్మెల్యేలకు గూడెం మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లకు సైతం సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల నోటీసులు జారీ చేసింది. అయితే తాము పార్టీ మారదలేదని, కొందరు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని కొందరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చుకున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నోటీసుల గడువు ముగిసినా స్పందించకపోవడంతో స్పీకర్ మార్చి 25లోపు వివరణ ఇవ్వాలని సూచించింది. కానీ ఎమ్మెల్యేలపై ఏం చర్యలు తీసుకున్నారు, పిటిషన్లపై స్పీకర్ వైఖరిపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంలో శ్రవణ్‌రావుకు ఊరట



-మొదటిపేజీ తరువాయి

ఈ కారణంగా.. మధ్యంతర రక్షణ కల్పించాలని విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది దీనికి అభ్యంతరం తెలిపారు. శ్రవణ్‌రావు పరారీలో ఉన్నారని, ఆయనపై రెడ్ కార్నర్ నోటీసు సైతం జారీ అయ్యిందని వివరించారు. ఏడాది కాలంగా ఆయన అమెరికాలో ఉన్నారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ కీలకపాత్ర పోషించారని ఆరోపించారు. ఆయనను విచారిస్తే.. కీలక సాక్ష్యాధారాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అభిప్రాయపడ్డారు. మధ్యలో కల్పించుకున్న జస్టిస్ నాగరత్న.. "శ్రవణ్‌రావును ఈరోజు అరెస్టు చేస్తున్నారా?" అని శ్రవణ్ తరఫు న్యాయవాదిని ప్రశ్నించారు. దానికి న్యాయవాది సమాధానమిస్తూ.. ప్రస్తుతం తన క్లయింట్ అమెరికాలో ఉన్నందున అరెస్టు చేయలేదని చెప్పారు. మధ్యంతర రక్షణ కల్పిస్తే. 48 గంటల్లో భారత్‌కు వస్తారని వివరించారు. ధర్మాసనం కల్పించుకుంటూ.. మధ్యంతర రక్షణ కల్పించకపోతే శ్రవణ్ దేశానికి రారని, తొలుత ఆయనను రప్పించాలని అభిప్రాయపడింది. శ్రవణ్‌కుమార్‌పై కఠిన చర్యలు తీసుకోకూడదని పేర్కొంటూ.. మధ్యంతర రక్షణ కల్పించింది. పోలీసు విచారణకు సహకరించాలని ఆదేశించింది. వచ్చేనెల 28న ఈ కేసు మరోమారు విచారణకు వచ్చే అవకాశముంది.

## ఓయూలో ఆంక్షలపై చర్చించండి.. బీఆర్ఎస్ వాయిదా తీర్మానం

**హైదరాబాద్:** ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలపై అసెంబ్లీలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ర్యాలీలు, ధర్నాలు, నిరసనలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. దీనిపై శాసనసభలో చర్చించాలని ప్రతిపాదించింది. ఈమేరకు అసెంబ్లీ కార్యదర్శికి వాయిదా తీర్మానం అందించింది.

**ఉస్మానియా వర్సిటీపై ఉక్కుపాదం..**

ఎన్నో ఉద్యమాలకు వేదికైన ఉస్మానియా యూనివర్సిటీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పోరాటాలకు ఊపిరిలూదిన విద్యార్థిలోకంపై కక్షగట్టింది. ఏకంగా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో ఆందోళనలపై ఈ నెల 15న నిషేధం విధించింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులపై ఆనాటి పాలకులు ఊరూరా ఉక్కుపాదం మోపుతున్న తరుణంలోనూ ఓయూ విద్యార్థి ఉద్యమంపై ఎలాంటి నిషేధాజ్ఞలు విధించలేదు. కానీ, నేడు 'ప్రతికూల ప్రభావం' అంటూ సాకుగా చూపి రేవంత్ సర్కారు అణచివేత చర్యలకు దిగింది. వర్సిటీలో అన్నిరకాల ధర్నాలు, నిరసన ప్రదర్శనలపై నిషేధం విధిస్తూ శనివారం ఓయూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల తర్వాత ఉస్మానియాపై ఇలాంటి నిషేధాజ్ఞలు విధించడం విపరిణామమే. వర్సిటీ అధికారుల ఈ నిర్ణయంపై విద్యార్థి సంఘాల నేతలు, విద్యావేత్తలు మండిపడుతున్నారు.

**ప్రతికూల ప్రభావం సాకుగా చూపి**

ఉస్మానియా యూనివర్సిటీ, దాని విభాగాలు, కళాశాలలు, కేంద్రాలు, పరిపాలనా భవనాల్లో ఆందోళనలు, ధర్నాలు, ప్రదర్శనలు నిషేధిస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి ఈ సర్క్యులర్ జారీచేశారు. నిరసనలు యూనివర్సిటీ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపడంతోపాటు పరిపాలన, విద్యా పురోగతిని జాప్యంచేసే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో భద్రతా సమస్యలు సైతం తలెత్తాయని తెలిపారు. వర్సిటీ భవనాల్లోకి అనధికారికంగా ప్రవేశించడం, ధర్నాలు, ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించకుండా నిరోధించడం, వర్సిటీ ఉద్యోగులు, అధికారులపై అభ్యంతరకరమైన భాషను వినియోగిస్తూ దూషించడాన్ని సంపూర్ణంగా నిషేధించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన విద్యార్థులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూనివర్సిటీ విద్యార్థులకు ఏదైనా ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించడం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.

**ఆది నుంచీ ఉద్యమాల కేంద్రంగా..**

ఉస్మానియా యూనివర్సిటీ ప్రారంభమైన నాటి నుంచి సమర్థమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ వచ్చింది. వందేమాతరం ఉద్యమంతోపాటు అనేక సామాజిక, రాజకీయ, ప్రజా ఉద్యమాలకు ఈ వర్సిటీ వేదికగా నిలిచింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి సైతం గుండెకాయగా నిలిచింది. అధికారంలో ఏ ప్రభుత్వాలు ఉన్నా యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి, స్వేచ్ఛను దెబ్బ తీయలేదు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు వర్సిటీ గొంతు నొక్కే కుట్రలకు తెరలేపింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.